epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275
Published From Nizamabad




మంగళవారం | 02-06- 2026 | సంపుటి: 17, సంచిక: 60, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ఎడిటర్: కలకొండ రామకృష్ణ



### నదీ జలాల విడుదలపై ఎగువ రాష్ట్రాలతో

# సమన్వయం చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి...

వివిధ శాఖల వర్షాకాల సన్నద్ధతపై సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు.

మహారాష్ట్రలోని కోయనా డ్యామ్ నీటిని వంద శాతం జల విద్యుదత్పత్తికే మహారాష్ట్ర వినియోగిస్తోందని... ఆ మొత్తం నీటిని మనం తీసుకొని వారికి అవసరమైన విద్యుత్ మనం సరఫరా చేసే దానిపై ఆ రాష్ట్ర అధికారులతో చర్చించాలని సీఎస్ రామకృష్ణారావును సీఎం ఆదేశించారు. గోదావరి నది నుంచి ఏటా వేల టీఎంసీల జలాలు సముద్రం పాలవుతున్నాయని... అయితే ఆ వరదంతా చాలా స్వల్ప కాలంలోనే వస్తోందని ముఖ్యమంత్రి అన్నారు.. ఈ నేపథ్యంలో ఇటు గోదావరి, అటు ప్రాణహితల వైపు నుంచి వచ్చే వరదను ఎలా మళ్లించాలనే దానిపై స్పష్టమైన విధానం రూపొందించాలని సీఎం సూచించారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు నిర్మించిన సీలేరు, తుంగభద్ర డ్యామ్‌ల నుంచి ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌లో తెలంగాణకు రావాల్సిన వాటాపై నివేదిక రూపొందించాలని విద్యుత్ శాఖ అధికారులను సీఎం ఆదేశించారు.

రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌ల గేట్ల మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని సీఎం ఆదేశించారు. డ్యామ్‌ల మెయింటెనెన్స్‌పై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆరా తీశారు. గతంలో కడెం ప్రాజెక్టులో తలెత్తిన ఇబ్బందులను సీఎం గుర్తు చేశారు. గేట్ల మరమ్మతులు, మెయింటెనెన్స్‌లకు సంబంధించి ఇప్పటికే రూ.300 కోట్లు విడుదల చేశామని ఆర్థిక శాఖ అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఎన్ని నిధులు అవసరమైనా వెంటనే విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. ఈ వర్షాకాలంలో ఎక్కడైనా డ్యామ్‌ల విషయంలో ఇబ్బందులు తలెత్తితే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. వాతావరణ శాఖ అంచనాలు, నివేదికల ఆధారంగా పంటల సాగుపై నిర్ణయాలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పంటల మార్పిడి, పంటల వైవిధ్యత, తక్కువ నీరు వినియోగించుకునే పంటలు, పంట రకాల సాగుపై రైతులకు రైతు వేదికల నుంచి అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. ఈ విషయంలో ఏఐ టెక్నాలజీతో రూపొందించిన వీడియోలను ప్రదర్శించాలని సీఎం తెలిపారు. టీవీ ఛానెళ్లలోనూ ఇందుకు సంబంధించిన ప్రసారాలు అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పంటల సాగుతో పాటు అవసరమైన విత్తనాలు, ఎరువుల సరఫరాలోనూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. రామగుండం ఫ్యాక్టరీ నుంచి ఉత్పత్తి అయ్యే యూరియా అంతా తెలంగాణకే కేటాయించేలా కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

గతేడాది వరదల సమయంలో కామారెడ్డి, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో తాను క్షేత్ర స్థాయిలో పర్యటించిన సమయంలో ఇచ్చిన హామీల అమలుపై అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. నాడు ఇచ్చిన హామీలు.. వాటి ప్రస్తుత పరిస్థితి.. ఏవైనా నెరవేరకుంటే అందుకు కారణాలతో తనకు నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. హామీల అమలులో నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

విపత్తుల సమయంలో విపత్తుల సమయంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం వాటిల్లినప్పుడు తక్షణమే అధికారులు స్పందించాలని సీఎం సూచించారు. వడగాలులు, వరదల సమయంలో ప్రజలు ప్రాణాలు, ఆస్తులు కోల్పోయినప్పుడు వెంటనే ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి బాధిత కుటుంబాలకు పరిహారం అందేలా చూడాలన్నారు. వరదల సమయంలో దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు, కూలిన వంతెనల స్థానంలో నూతన వంతెనల నిర్మాణం, ఇతర పనులకు విపత్తు నిర్వహణ శాఖ వద్ద ఉన్న రూ.1000 కోట్లను నిబంధనల ప్రకారం వ్యయం చేయాలని సీఎం సూచించారు.

క్యూర్ పరిధిలోని మూడు మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో వర్షాకాలంలో రోడ్లపై వరద నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. నీరు నిలిచే 141 ప్రదేశాలను గుర్తించి వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ నిర్మించాలని గతంలో నిర్ణయించామని, వాటి పురోగతిపై ముఖ్యమంత్రి అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికే 11 వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ పూర్తి చేశామని, మిగతా వాటి పనులు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ఆ పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని.. వాటి పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షించాలని సీనియర్ అధికారి జయేశ్ రంజన్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. వర్షాకాలంలో నగరంలో సమస్యల పరిష్కారానికి ముగ్గురు కమిషనర్లు, మూడు నగరాల పోలీస్ కమిషనర్లు సమన్వయంతో ముందుకు సాగాలని సీఎం సూచించారు.

వర్షాభావ పరిస్థితులు నెలకొన్నా హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రంలో ఏ ప్రాంతాలోనూ తాగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతానికి ఎటువంటి ఇబ్బందులు లేవని అధికారులు సీఎంకు తెలియజేశారు. పరిస్థితికి తగినట్లు తాగు నీరు, విద్యుదుత్పత్తి, సాగు నీరు, పారిశ్రామిక అవసరాలకు నీటి కేటాయింపులు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. విద్యుత్ శాఖ వర్షాకాలానికి అవసరమైన సామగ్రిని ముందుగానే సమీకరించుకోవాలని సీఎం సూచించారు. గాలిదుమ్ములు, భారీ వర్షాలతో ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నప్పుడు, లైన్లు తెగిపోయి సరఫరా నిలిచినప్పుడు తక్షణమే స్పందించి మరమ్మతులు పూర్తి చేసి సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. జిల్లాల స్థాయిలో కలెక్టర్లు, ఎస్పీలు నిర్ణీత సమయంలో భేటీ అవుతూ ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. కలెక్టర్లు, ఎస్పీలు సమన్వయంతో ముందుకు సాగితే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయన్నారు.

### ఎంజీఆర్‌తో పోల్చొద్దు

**నేను సీఎంను కాను.. ప్రజా సేవకుడిని..**

**ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతాం : తమిళనాడు సీఎం విజయ్**



**చెన్నై, జూన్ 01 :** తమిళనాడు రాజకీయాల్లో సరికొత్త అధ్యాయాన్ని లిఖించి, ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన తమిళగ వెట్రి కజగం అధినేత, దళపతి విజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తానేమీ ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిని కానని, కేవలం ప్రజా సేవకుడిని మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలు తనను ఒక ముఖ్యమంత్రిలా కాకుండా సొంత సోదరుడిలా గుండెల్లో పెట్టుకుని ఆదరించారని భావోద్వేగానికి లోనయ్యారు. తమ ప్రభుత్వం ప్రజలకు ఎల్లప్పుడూ మంచి మాత్రమే చేస్తుందని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఇదే సమయంలో తన ప్రభుత్వంపై వస్తున్న రాజకీయ విమర్శలపై సీఎం విజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సాధారణంగా కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి కనీసం ఆరు నెలల సమయం ఇచ్చి, ఆ తర్వాత విమర్శలు చేస్తామని చెప్పిన విపక్షాలు.. కనీసం ఆరు రోజులు కూడా ఓపిక పట్టలేకపోయాయని మండిపడ్డారు. పదవిలోకి వచ్చిన ఆరో రోజు నుంచే తమపై బురదజల్లడం ప్రారంభించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయంగా ఎదుర్కోలేక చివరకు తన డ్రెస్సింగ్ స్టైల్‌ను కూడా విమర్శిస్తున్నారని, తాను బ్లాక్ అండ్ వైట్ దుస్తుల్లో ఉంటే తప్పేంటని విపక్షాలను నిలదీశారు. తనను ఎంజీఆర్ లాంటి మహోన్నత నాయకుడితో పోల్చవద్దని విజయ్ విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులోనూ తమిళనాడు రాజకీయాల్లో తమిళగ వెట్రి కజగం, ద్రావిడ మున్నేట్ర కజగం మధ్యే అసలైన పోటీ ఉంటుందని ఆయన జోస్యం చెప్పారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమకు పూర్తి మెజారిటీ అందించి.. స్థిరమైన, బలమైన ప్రభుత్వాన్ని అందించాలని సీఎం విజయ్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



### బెట్టింగ్ రాకెట్‌పై సీఐడీ ఉక్కుపాదం

### 11 మంది అరెస్ట్

**ఆన్‌లైన్ బెట్టింగ్ కార్యకలాపాలపై సీఐడీ చీఫ్ చారు సిన్హా ఆధ్వర్యంలో కీలక ఆపరేషన్**

**భారీ నెట్‌వర్క్ కార్యకలాపాలు బట్టబయలు**

**హైదరాబాద్, జూన్ 1** తెలంగాణ రాష్ట్రంలో ఆన్‌లైన్ బెట్టింగ్ కార్యకలాపాలపై సీఐడీ చీఫ్ చారు సిన్హా ఆధ్వర్యంలో కీలక ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో భారీ నెట్‌వర్క్ కార్యకలాపాలను బట్టబయలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి ఉన్న ఆన్‌లైన్ బెట్టింగ్ గేమింగ్ మాఫియాపై చేపట్టిన ఈ చర్యల్లో మొత్తం 11 మంది నిర్వాహకులను అధికారులు అరెస్టు చేశారు. వీరిలో తెలంగాణకు చెందినవారితో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు కూడా ఉన్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది.

**కరీంనగర్ డాఫా బెట్ కేసును ఛేదించాం: సీఐడీ చీఫ్ చారుసిన్హా**

ఆన్‌లైన్ బెట్టింగ్‌పై తెలంగాణ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసిందని సీఐడీ చీఫ్ చారుసిన్హా వ్యాఖ్యానించారు. సీఐడీకి బదిలీ అయిన ఆన్‌లైన్ బెట్టింగ్ కేసులను విచారణ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కేసు పూర్తి వివరాలను చారుసిన్హా మీడియాకు వెల్లడించారు. కరీంనగర్‌లో నమోదైన డాఫా బెట్ కేసును ఛేదించామని తెలిపారు. 46 మ్యూల్ బ్యాంక్ అకౌంట్స్‌ను సీజ్ చేశామని చెప్పుకొచ్చారు. ఈ కేసులో ఆన్‌లైన్ బెట్టింగ్ ద్వారా ఆర్గనైజర్లు రోజుకు రూ.8 నుంచి రూ.10 లక్షలు సంపాదిస్తున్నారని అన్నారు. 40 మంది అధికారులు ఈ కేసును విచారణ చేశారని వెల్లడించారు. 15 రోజుల సీఐడీ ఆపరేషన్‌లో ఢిల్లీ, గుజరాత్, పంజాబ్‌లో 11 మందిని అరెస్ట్ చేశారని చెప్పారు. ఇది ఒక ఇంటర్నేషనల్ బెట్టింగ్ దందా అని తెలిపారు.

**414 కేసులు నమోదు చేశాం..**

ఆన్‌లైన్ బెట్టింగ్ కేసులో దేశవ్యాప్తంగా ఆపరేషన్ చేసి నిందితులను అరెస్ట్ చేశామని చారుసిన్హా వివరించారు. ఈ డాఫా బెట్‌పై 8 రాష్ట్రాల్లో 225 ఫిర్యాదులు, 73 క్రిమినల్ కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆన్‌లైన్ బెట్టింగ్ అప్లికేషన్లపై 414 కేసులు నమోదు చేశామని వెల్లడించారు. 108 ఆన్‌లైన్ బెట్టింగ్ అప్లికేషన్‌లను గుర్తించి కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని తెలిపారు.

ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్ల సమన్వయంతో 37 ఆన్‌లైన్ బెట్టింగ్ అప్లికేషన్లు ఉన్నాయని వివరించారు. తెలంగాణలో మాత్రమే అందుబాటులో ఉండేలా జియో ఫెన్సింగ్ ఏర్పాటు చేశామని చెప్పారు. 25 మంది సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లను.. కౌన్సెలింగ్ చేశామని అన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌ను ప్రమోట్ చేసిన సెలబ్రిటీలు , సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లుకు.. ఒక ఛాన్స్ ఇచ్చామని చెప్పారు.

## ఫేక్ వీసా దందా

మొదటి పేజీ తరువాయి...

ఇక వారి పాపులారిటీ చూసి ఇండస్ట్రీ వాళ్ళు వాళ్ళ సినిమాను ప్రమోట్ చేయడానికి డబ్బులు ఇచ్చి మరీ పిలిపించుకుంటున్నారు. అలా ఇన్‌ఫ్లుయెన్సర్లు ఏది ప్రమోట్ చేస్తే అది ఫాలోవర్లు గుడ్డిగా నమ్మేసి మోసపోతున్నారు. అందాల భామ అషురెడ్డి అలాగే ఒక వ్యక్తిని పెళ్ళి చేసుకుంటానని మోసం చేసి రూ.9 కోట్లు లాగేసింది. ఇప్పుడు అతను లబోదిబో అంటూ పోలీసుల చుట్టూ తిరుగుతున్నాడు. ఇదొక మోసం అయితే.. ఇప్పుడు తాజాగా మరో మోసం బయటపడింది. యూకేలో ఉద్యోగాలు, వర్క్ వీసాలు ఇప్పిస్తామంటూ నమ్మించి కోట్లు కొల్లగొట్టారు. భార్యాభర్తలు ఇద్దరు కలిసి దాదాపు 30 మందిని మోసం చేసినట్లు సమాచారం. అసలు ఎవరు వీరు అంటే.. యూట్యూబ్ లో నందు వరల్డ్ పేరుతో నందన అనే తెలుగు మహిళ ఒక ఛానెల్ నడుపుతుంది. ఆమె భర్త యూకేలో ఉద్యోగం చేస్తున్నాడు. ఇద్దరు పిల్లలతో రోజు ఏదో ఒక కంటెంట్ చూపిస్తూ ఎంతోమందిని తన అభిమానులుగా మార్చుకుంది. వీరి ఫ్యామిలీ ఎంత గుర్తింపు తెచ్చుకుంది అంటే చిరంజీవి నటించిన మన శంకర వరప్రసాద్ గారు సినిమాలో నందన చిరుతో కలిసి నటించింది. రెస్టారెంట్ లో భర్తల గురించి మాట్లాడే మహిళగా ఆమె కనిపించింది. ఈ పాత్రకు మంచి గుర్తుమ్పు కూడా లభించింది.

ఇక నందన.. ఆమె భర్త అసలు వ్యాపారం యూట్యూబ్ మాత్రమే కాదని, ఇద్దరూ కలిసి అమాయకులైన వారిని మోసం చేస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. వీరిద్దరూ వర్క్ వీసాల పేరిట కోట్లాది రూపాయల మోసానికి పాల్పడ్డారనే వార్తలు సోషల్ మీడియాలో తీవ్ర సంచలనంగా మారాయి. యూకేలో ఉద్యోగాలు, వర్క్ వీసాలు ఇప్పిస్తామంటూ నందు యూట్యూబ్ ఫాలోయింగ్‌ను ఉపయోగించుకుని, నమ్మి వచ్చిన ఎంతోమంది తెలుగు వారిని వీరు మోసం చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా యూకే వీసా ప్రక్రియలో కీలకమైన జూూ పత్రాల విషయంలో ఈ భారీ కుంభకోణం వెలుగుచూసింది. యూకేలో లీగల్‌గా ఉద్యోగం చేయాలంటే అక్కడి ప్రభుత్వం ఆమోదించిన కంపెనీ నుండి జూూ లెటర్ తప్పనిసరి. ఈ స్కామ్‌లో భాగంగా నందు భర్త బాధితులకు నకిలీ జూూ పత్రాలను సృష్టించి ఇచ్చి, వాటి ద్వారా వీసాలు వచ్చేస్తాయని నమ్మించారు.

## వరి ధాన్యం సాగులో దేశంలో తెలంగాణ మొదటి స్థానం

మొదటి పేజీ తరువాయి...

రైతుల చివరి గింజ వరకు కొనుగోలు చేసినంతవరకు ప్రభుత్వం పని చేస్తుంది, రైతులు అధైర్య పడవద్దు అని పేర్కొన్నారు. యాసంగి పంటలో మొత్తం భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రం నుంచి 63% కేంద్రానికి పంపించినట్లు తెలిపారు. రైతులు ధాన్యం అమ్మిన 48 గంటల్లోనే రైతుల ఖాతాలో డబ్బు జమ చేసిన ఘనత ప్రభుత్వానికి ఉందని అన్నారు. గడిచిన రెండున్నర సంవత్సర కాలంలో, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు, ఒక్కొక్క పథకం, లబ్ధి చేకూర్చున్నాయి అన్నారు. సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టి, పేద ప్రజల గుండెల్లో మరిచిపోని విధంగా, రూపుదిద్దినట్లు, నేడు ప్రతి పేద కుటుంబం సన్న బియ్యం తింటుందని అన్నారు. రామన్న రోజుల్లో ప్రతి నియోజకవర్గానికి రెండో విడతలో 2500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానున్నట్లు పేర్కొన్నారు. జూన్ 4 వరకు జిల్లాలో ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో ప్రతి ధాన్యపు బస్తా, మిల్లులకు ఎగుమతి చేయవలసిన బాధ్యత అధికారులపై ఉందని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. ఎటువంటి బ్యాగుల కొరత లేదని, మిల్లులకు ధాన్యం ఎగుమతి చేస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నందనాల్ పవర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య, ఏఐ సిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మార్కెట్ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్, మొరిశెట్టి నివేదిత, పిఎసిఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, గుడిపాటి సైదులు తాసిల్దార్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కొత్త పార్టీ యోచనలో అన్నామలై..!

**రాజకీయ వర్గాలు, సామాజిక మాధ్యమాల్లో విస్తృత చర్చ - జూన్ 3వ తేదీ లోపు అన్నామలై ఒక కీలక ప్రకటన**

చెన్నై: మాజీ ఐపీఎస్ అధికారి, తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు కె.అన్నామలై రాజకీయంగా కీలక నిర్ణయం తీసుకోన్నారంటూ ప్రచారం జరుగుతోంది. బీజేపీలో తన రాజకీయ భవిష్యత్తు విషయంలో ఆయన కొంతకాలంగా ఆలోచన చేస్తున్నారని చెబుతున్నారు. ఇందులో భాగంగా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌ను కలుసుకునేందుకు అపాయింట్‌మెంట్ కోరారని, జూన్ 3వ తేదీ లోపు అన్నామలై ఒక కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని ఆయన సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. దీంతో అన్నామలై ఎలాంటి నిర్ణయం తీసుకోనున్నారనే దానిపై రాజకీయ వర్గాలు, సామాజిక మాధ్యమాల్లో విస్తృత చర్చ జరుగుతోంది.

**త్రిభాషా విధానానికి వ్యతిరేకం**

మోదీ ప్రభుత్వం త్రిభాషా విధానంతో అన్నామలై విభేదిస్తున్నారు. ఈ మేరకు బహిరంగంగానే ఆయన ఇటీవల ఒక ట్వీట్ చేశారు. అప్పటి నుంచి ఆయన పార్టీలో కొనసాగే విషయంలో అసంతృప్తితో ఉన్నట్టు ప్రచారం తీవ్రమైంది. సోషల్ మీడియాలో



చురుకుగా ఉంటే ఆయన సైతం ఈ ప్రచారాన్ని ఖండించ లేదు. దీంతో అన్నామలైపై వస్తున్న ఊహాగానాల్లో ఎంతో కొంత విషయం లేకపోలేదని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

**కొత్త పార్టీ యోచనలో...**

మరోవైపు, అన్నామలై కొత్త పార్టీ పెట్టే యోచనలో ఉన్నారంటూ ఒక వార్తా కథనం వెలువడింది. 'మక్కల్ శక్తి ఇయకమ్మ' అనే పేరుతో పార్టీ ఉంటుందని ఆ కథనం పేర్కొంది. అయితే దీనిపై అధికారిక ధ్రువీకరణ మాత్రం లేదు. 2021 నుంచి 2025 వరకూ బీజేపీ తమిళనాడు అధ్యక్షుడిగా ఉన్న అన్నామలై అట్టడుగు స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు గట్టి ప్రయత్నాలు చేశారు. తద్వారా పార్టీలో ప్రముఖ నేతగా పేరు తెచ్చుకున్నారు. అయితే ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకేతో బీజేపీ పొత్తు పెట్టుకోవడంతో ఆయన అసంతృప్తికి గురయ్యారు. పార్టీ టిక్కెట్‌ను కూడా నిరాకరించి ప్రచారానికే పరిమితమయ్యారు. ప్రచారంలోనూ తనను పార్టీ దాదాపు దూరంగా ఉంచిందనే అసంతృప్తితో ఉన్నారనే ప్రచారం కూడా జరిగింది. ఈ క్రమంలో పార్టీ జాతీయ అధ్యక్షుడి అపాయింట్‌మెంట్ కోరడంతో జూన్ 3వ తేదీలోగా ఏదో ఒక కీలక నిర్ణయాన్ని అన్నామలై ప్రకటిస్తారనే ప్రచారం మరింత ఊపందుకుంది.

## ధాన్యం కొనుగోళ్లలో రేవంత్ సర్కార్ విఫలం

మొదటి పేజీ తరువాయి...

**కాంగ్రెస్ సర్కార్ విఫలం..**

ధాన్యం కొనుగోళ్లు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని రాంచందర్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఎంత పంట పడిందనే సమాచారం కేంద్రానికి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రైతుల వద్ద ఉన్న పంటను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దునిద్ర పోవడంతోనే ధాన్యం కొనుగోళ్ల సమస్యలు వచ్చాయని విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లపై బీజేపీ పోరాటంతోనే ఆయా కొనుగోలు కేంద్రాలకు లారీలను రేవంత్ ప్రభుత్వం పంపుతోందని చెప్పారు. తెలంగాణ నుంచి కేంద్ర కమిటీలోకి ఎవరు వెళ్తారనే విషయంపై కేంద్ర హైకమాండ్ ఓ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

**ఢిల్లీలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తాం..** ఢిల్లీలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తామని రాంచందర్‌రావు తెలిపారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సహా బీజేపీ జాతీయ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొంటారని చెప్పారు. తెలంగాణ, కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే దిశగా తమ పార్టీ జాతీయ నాయకత్వం కార్యాచరణ రూపొందిస్తుందని తెలిపారు.



## సీబీఎస్ఈ మూల్యాంకన టెండర్‌లో భారీ అవినీతి

**విద్యార్థుల జవాబు పత్రాలను మొబైల్ ఫోన్లతో స్కాన్ చేశారన్న రాహుల్**

**18.5 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం**

**మన్ కీ బాత్‌లో మామిడి పండ్లపై మాట్లాడే ప్రధాని ఈ అంశంపై మౌనమా? అని ప్రశ్న**

**నైతిక బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్**

**న్యూఢిల్లీ, జూన్ 01 :** కేంద్ర ప్రభుత్వం, సీబీఎస్ఈ బోర్డుపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. సీబీఎస్ఈ 12వ తరగతి జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియలో అమలు చేసిన ఆన్-స్క్రీన్ మార్కింగ్ (ఓఎస్ఎం) విధానానికి సంబంధించిన టెండర్ ప్రక్రియలో భారీ అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. ఈ వ్యవహారంలో 18.5 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు పణంగా పెట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. సీబీఎస్ఈ జవాబు పత్రాల స్కానింగ్ బాధ్యతలు పొందిన కోఎంప్ట్ సంస్థ, టెండర్ నిబంధనలకు విరుద్ధంగా అత్యాధునిక స్కానింగ్ పరికరాల స్థానంలో సాధారణ మొబైల్ ఫోన్లను ఉపయోగించి జవాబు పత్రాలను స్కాన్ చేసిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. 2025 మే నెలలో కుదిరిన అసలు ఒప్పందం ప్రకారం కనీసం 300 డీపీఐ రిజల్యూషన్‌తో ఆటోమేటిక్ రోబోటిక్ స్కానర్లను ఉపయోగించాల్సి ఉండగా, ఆ తర్వాత ఆగస్టులో జారీ చేసిన రీ-టెండర్‌లో ఆ నిబంధనలను సడలించారని పేర్కొన్నారు. రీ-టెండర్ ద్వారా స్కానింగ్ నాణ్యతను తగ్గిస్తూ రిజల్యూషన్‌ను 300 డీపీఐ నుంచి 200 డీపీఐకి తగ్గించారని, ఇది విద్యార్థుల జవాబు పత్రాల సరైన మూల్యాంకనంపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఆయన అన్నారు. కోఎంప్ట్ సంస్థకు అనుకూలంగా ఉండేలా టెండర్ నిబంధనలను మార్చి సీబీఎస్ఈ అధికారు లు వ్యవహరించారని ఆరోపించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీపై కూడా రాహుల్ గాంధీ విమర్శలు చేశారు. 'మన్ కీ బాత్' కార్యక్రమంలో మామిడి పండ్ల గురించి మాట్లాడే ప్రధానికి, దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఈ కీలక అంశంపై స్పందించేందుకు సమయం దొరకడం లేదా?' అని ప్రశ్నించారు. విద్యా వ్యవస్థలో పారదర్శకత, నాణ్యత పరిరక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. సీబీఎస్ఈ మూల్యాంకన ప్రక్రియలో చోటుచేసుకున్న ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. అలాగే ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని మరోసారి డిమాండ్ చేశారు. ఈ అంశం దేశవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళనకు కారణమవుతోందని ఆయన పేర్కొన్నారు.

### నీట్ రీఎగ్జామ్‌పై సుప్రీంకోర్టు

## కీలక తీర్పు..

**- ఓఎంఆర్ విధానమే ఖరారు**

**పరీక్షా విధానాన్ని అకస్మాత్తుగా మార్చడం ఆచరణాత్మకంగా సాధ్యం కాదన్న సుప్రీం**



ఢిల్లీ, జూన్ 1: నీట్-యూజీ రీఎగ్జామ్‌పై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెల్లడించింది. జూన్ 21వ తేదీన జరగబోయే నీట్ పున:పరీక్షను కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానంలో నిర్వహించాలనే పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. దీంతో పరీక్షను యథాతథంగా ఓఎంఆర్ పద్ధతిలోనే నిర్వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఈ కేసును విచారించిన సుప్రీం కోర్టు బెంచ్, పరీక్షా విధానాన్ని అకస్మాత్తుగా మార్చడం ఆచరణాత్మకంగా సాధ్యం కాదని పేర్కొంది. సమయాభావం, అలాగే పరీక్ష నిర్వహణ సంస్థ అయిన ఎన్‌టీఏ పై ఉన్న భారీ నిర్వహణ ఒత్తిడిని పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. పిటిషనర్లు, ముఖ్యంగా ఆర్జేడీ ఎంపీ సుధాకర్ సింగ్ దాఖలు చేసిన పిటిషన్‌లో నీట్ పరీక్షలో సంస్కరణలు అవసరమని వాదించారు. పరీక్షను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించడంతో పాటు, ప్రశ్నపత్రాల భద్రత కోసం ఎన్‌క్రిప్టెడ్ సిస్టమ్ ఉపయోగించాలని, అలాగే కృత్రిమ మేధస్సు ఆధారిత నిఘా వ్యవస్థలు అమలు చేయాలని సూచించారు. అంతేకాకుండా, ప్రస్తుత పరీక్ష నిర్వహణ సంస్థ బదులు స్థానంలో కొత్త స్వతంత్ర అథారిటీని ఏర్పాటు చేయాలని కూడా పిటిషనర్ డిమాండ్ చేశారు. అయితే, సుప్రీంకోర్టు ఈ దశలో తక్షణ మార్పులు అమలు చేయడం సాధ్యం కాదని స్పష్టం చేస్తూ, రీఎగ్జామ్‌ను ఇప్పటికే ప్రకటించిన విధంగా ఓఎంఆర్ విధానంలోనే కొనసాగించాలని ఆదేశించింది.

ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
Published From Nizamabad
PRGI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

మంగళవారం | 02-06- 2026 | సంపుటి: 17, సంచిక: 60, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆



## ఫేక్ వీసా దందా

**మొన్న అషు.. నేడు నందు..**

**జనాలని మోసం చేస్తున్న ఇన్‌ఫ్లుయెన్సర్లు**

హైదరాబాద్, జూన్ 1 (ప్రజాకలం) : సోషల్ మీడియా వచ్చాకా ఇన్‌ఫ్లుయెన్సర్లు పుట్టుకొచ్చారు. ప్రతి ఒక్కరు ఒక యూట్యూబ్ అకౌంట్ ని ఓపెన్ చేసి.. తమ ఇంట్లో జరిగే ప్రతి చిన్న విషయాన్నీ వీడియో తీసి అప్లోడ్ చేయడం.. దానిని జనాలు చూస్తూ సూపర్.. మీకు పెద్ద ఫ్యాన్ అని చెప్పడంతో వారు స్టార్స్ గా మారుతున్నారు.

తరువాయి 2వ పేజీలో...



**ధాన్యం కొనుగోళ్లలో రేవంత్ సర్కార్**

# విఫలం

## రైస్ మిల్లర్లతో కుమ్మక్కైన ప్రభుత్వం

**తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు**

**కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం వల్లే తెలంగాణలో ఈ పరిస్థితి**

**బీజేపీ ఆందోళనతో దిగి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం**

ఢిల్లీ, జూన్ 1 : రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రైస్ మిల్లర్లతో కుమ్మక్కైందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు విమర్శించారు. చివరి గింజ వరకు ధాన్యం కొంటానని సీఎం చెప్పారని.. మరి ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. వడ్లను కేంద్రం ఎప్పుడు కొనదని.. ఆయా రాష్ట్రాలు కొన్న దానికి మాత్రమే రీయింబర్స్‌మెంట్ చేస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం వల్లే తెలంగాణలో ఈ పరిస్థితి వచ్చిందని చెప్పారు. ధాన్యం రోడ్లపై కుప్పలు కుప్పలుగా పడి ఉందని అన్నారు. బీజేపీ ఆందోళనతో రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చిందని తెలిపారు. సోమవారం ఢిల్లీ వేదికగా రాంచందర్‌రావు మీడియాతో మాట్లాడారు.

తరువాయి 2వ పేజీలో...

**ఇరాన్ రాడార్, డ్రోన్ కేంద్రాలపై అమెరికా**

## వైమానిక దాడులు

**ఎంక్యూ -1 డ్రోన్‌ను కూల్చివేసిన ఘటనకు ప్రతిస్పందనగా చర్యలు**

**గోరుక్, ఖేష్మ్ ద్వీపాల్లో కీలక సైనిక స్థావరాల ధ్వంసం**



టెహ్రాన్, జూన్ 01 : పశ్చిమాసియాలో యుద్ధానికి ముగింపు పలకాలని జరుగుతున్న శాంతి చర్చలు కీలక దశకు చేరుకున్న తరుణంలో అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి.

తరువాయి 2వ పేజీలో...

**నదీ జలాల విడుదలపై ఎగువ రాష్ట్రాలతో**

# సమన్వయం చేసుకోవాలి

**అంతరాష్ట్ర జలాలను ప్రొరేటా ప్రకారం డ్యామ్‌ల వారీగా విడుదలకు చర్చించాలి**

**వర్షా కాలంలోపు డ్యామ్‌ల గేట్ల మరమ్మతులు పూర్తి చేయాలి**

**పంట మార్పిడి.. పంటల వైవిధ్యతపై రైతులకు అవగాహన కల్పించాలి...**

**హైదరాబాద్ నగరంలో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ నిర్మాణాలు పూర్తి చేయాలి**

**తాగు నీటికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందులు తలెత్తవద్దు**

**సమస్యల పరిష్కారంలో కలెక్టర్లు, ఎస్పీలు సమన్వయంతో ముందుకు సాగాలి**

**వర్షాకాల సన్నద్ధత సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**



హైదరాబాద్, జూన్ 1 (ప్రజాకలం) : ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొంటాయని వాతావారణ శాఖ నివేదిస్తున్నందున కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటా జలాలు దక్కేలా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎగువ రాష్ట్రాలు డ్యామ్‌లు నిండిన తర్వాతే నీ ళ్లు వదిలే విధానాన్ని పాటిస్తే మనకు ఇబ్బందులు ఎదురవుతాయని సీఎం పేర్కొన్నారు. మహారాష్ట్ర, కర్ణాటకల్లోనూ వర్షాభావ పరిస్థితులు నెలకొనేలా ఉన్నందున అంతరాష్ట్ర జలాల్లో ప్రొరేటా ప్రకారం తెలంగాణకు రావాల్సిన వాటా జలాలు వచ్చేలా ఆయా రాష్ట్రాల అధికారులతో ముందుగానే చర్చించి తగిన కార్యాచరణ రూపొందించాలని సీఎం నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు.

తరువాయి 2వ పేజీలో...

**వరి ధాన్యం సాగులో దేశంలో తెలంగాణ**

# మొదటి స్థానం

**- మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

**మెప్మా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సామేలుతో కలిసి సందర్శించిన మంత్రి**

తుంగతుర్తి జూన్ 1 (ప్రజాకలం) : : వరి ధాన్యం సాగు చేయడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచిందని, నీటిపారుదల, పౌర సరఫరా శాఖ మంత్రి నల్ల మాస ఉత్తం కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రంలోని మెప్మా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు తో కలిసి సందర్శించి, మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 8,575 కేంద్రాలను ఏర్పాటు చేసి, 64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని



కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులకు ఇబ్బందులకు గురి చేయకుండా తడిసిన ధాన్యాన్ని కూడా ఎంఎస్పీ మద్దతు ధరకే కొనుగోలు చేశామన్నారు.

తరువాయి 2లో...



## సీబీఎస్ఈ మూల్యాంకన టెండర్‌లో భారీ అవినీతి

**విద్యార్థుల జవాబు పత్రాలను మొబైల్ ఫోన్లతో స్కాన్ చేశారన్న రాహుల్**

**18.5 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం**

**మన్ కీ బాత్‌లో మామిడి పండ్లపై మాట్లాడే ప్రధాని ఈ అంశంపై మౌనమా? అని ప్రశ్న**

**నైతిక బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్**

2

**తెలంగాణ అస్తిత్వంపై**

# దాడులు సహించబోం

**ఉద్యమ అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేయాలి : కవిత**

**ఆంధ్ర రాజకీయ పార్టీలపై తీవ్ర స్థాయిలో విమర్శలు**

**తెలంగాణ హక్కుల కోసం టీఆర్ఎస్ 2.0 పోరాటం కొనసాగుతుందన్న స్పష్టీకరణ**



హైదరాబాద్, జూన్ 1 (ప్రజాకలం) : తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన "తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు - సాధన" రౌండ్ టేబుల్ సమావేశానికి టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా హాజరై విస్తృతంగా ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘాలు, అమరవీరుల కుటుంబ సభ్యుల సంఘాల ప్రతినిధులు, పలు ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశం ప్రారంభానికి ముందు తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించిన కవిత, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలకు ఇప్పటికీ పూర్తి స్థాయిలో న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

తరువాయి 2వ పేజీలో...



2

**కొత్త పార్టీ యోచనలో**

## అన్నామలై..!

**రాజకీయ వర్గాలు, సామాజిక మాధ్యమాల్లో విస్తృత చర్చ**

**జూన్ 3వ తేదీ లోపు అన్నామలై ఒక కీలక ప్రకటన**

## కమర్షియల్ గ్యాస్ షాక్

**అమల్లోకి వచ్చిన కొత్త ధరలు**

**19 కేజీల కమర్షియల్ సిలిండర్‌పై భారీ పెంపు**

**ఢిల్లీలో రూ.42, కోల్‌కతాలో రూ.53.50 పెరుగుదల**

**హైదరాబాద్‌లో సిలిండర్ ధర రూ.3,357కు చేరిక**

**హోటళ్లు, రెస్టారెంట్లు, వ్యాపార వర్గాలపై అదనపు భారం**

**5 కేజీల ఫ్రీ ట్రేడ్ ఎల్‌పీజీ ధరలూ పెంపు**

**గృహ వినియోగ ఎల్‌పీజీ ధరల్లో మాత్రం మార్పులేదు**



3

# సీతారామకు స్పీడ్ పెంచండి

**మరేళ్లపాడు అదనపు పంప్‌హౌస్‌ను సందర్శించిన మంత్రి తుమ్మల**

**పనుల నాణ్యతలో రాజీ లేకుండా గడువులోపు పూర్తి చేయాలని ఆదేశం**



భద్రాద్రి కొత్తగూడెం జూన్ 1 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సీతారామ ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని మరేళ్లపాడు అదనపు పంప్‌హౌస్‌ను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుతో కలిసి సందర్శించిన మంత్రి, అక్కడ జరుగుతున్న పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భం గా పంప్‌హౌస్ నిర్మాణ పనులు, భారీ మోటార్ల ఏర్పాటు, విద్యుత్ వ్యవస్థల అమరిక, నీటి ఎత్తిపోతల సామర్థ్యం, సాంకేతిక అంశాలు, ప్రాజెక్టు పురోగతిపై ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పనుల నాణ్యత విషయం లో ఎలాంటి రాజీ పడకుం డా అత్యున్నత ప్రమా ణాలతో నిర్మాణాలు చేపట్టాలని, అదే సమయం లో నిర్ణయించిన గడువు లోపు పనులు పూర్తయ్యే లా ప్రత్యేక చర్యలు తీసుకో వాలని అధికారు లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, సీతారామ ప్రాజెక్టులో మరేళ్లపాడు అదనపు పంప్‌హౌస్ కీలక భాగమని పేర్కొన్నారు. ఈ పంప్‌హౌస్ ద్వారా నీటి సరఫరా మరింత సమర్థవంతంగా జరిగి రైతులకు అవసరమైన సమయంలో

తరువాయి 2వ పేజీలో...

## కలం కౌంటర్



ప్రజా కలం
మంగళవారం, జూన్ 2, 2026

## డేటా సెంటర్ల వెనుక రెండో కోణం...

ప్రస్తుత ప్రపంచంలో కృత్రిమ మేధ మౌలిక సదుపాయాలు కూడా రహదార్లు, ఓడరేవుల వంటి వ్యూహాత్మక జాతీయ ఆస్తులుగా మారుతున్నాయి. ఇటీవల విడుదలైన ఒక నివేదిక ప్రకారం, రాబోయే ఐదేళ్లలో భారతదేశంలోని డేటా సెంటర్లలో దాదాపు 7 లక్షల గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లను మోహరించే అవకాశం ఉంది. ఇది దాదాపు 23 బిలియన్ డాలర్ల పెట్టుబడి అవకాశాన్ని సృష్టిస్తుంది. దేశంలో ఎఐ స్వీకరణ, డేటా సెంటర్ల విస్తరణ అనేది ఒక భారీ ఆర్థిక అవకాశాన్ని తెరిచింది. 2025 లో 1.6 గిగావాట్ల (జిడబ్ల్యు)గా ఉన్న భారత్ నిర్మిత డేటా సెంటర్ సామర్థ్యం, 2030 నాటికి దాదాపు 5 జిడబ్ల్యుకు చేరుకుంటుందని అంచనా. దీని వలన దాదాపు 25 బిలియన్ డాలర్ల మూలధన పెట్టుబడి అవసరమవుతుంది. 2024లో 10 బిలియన్ డాలర్లుగా ఉన్న భారతదేశపు ఎఐ మార్కెట్, 39 శాతం సమ్మేళన వార్షిక వృద్ధిరేటు (సిఎజిఆర్)తో 2032 నాటికి 131 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని భావిస్తున్నారు. ఇతర అంచనాల ప్రకారం, కృత్రిమ మేధ భారత ఆర్థిక వ్యవస్థకు 2035 నాటికి 1.7 ట్రిలియన్ డాలర్లను జోడించగలదని ప్రభుత్వ అంచనా: ప్రస్తుతం భారతదేశపు టెక్నాలజీ రంగంలో 60 లక్షల మందికి పైగా ఉపాధి పొందుతున్నారు. గత పార్లమెంట్ సమావేశాల్లో ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం, 2024లో ప్రారంభించిన 'ఇండియా ఎఐ మిషన్' కింద ఇప్పటికే సుమారు 38,231 జిపియులు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ జిపియులు భారతీయ స్టార్టప్‌లు, అకాడమియాకు తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉంచబడుతున్నాయి. ఇది కొత్త రకాల ఉద్యోగాల సృష్టికి అలాగే దేశీయ పరిశోధనలను ప్రోత్సహించడానికి దోహదపడుతుంది. ఎఐ యుగంలో జిపియులు పారిశ్రామిక యంత్రాలతో సమానంగా మారుతున్నాయి. పెద్దఎత్తున కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలకు లభ్యత కలిగిన దేశాలు ఎఐ మోడల్ డెవలప్‌మెంట్, డిఫెన్స్ టెక్నాలజీలు అలాగే ఎంటర్‌ప్రైజెస్, ఆటోమేషన్‌లో అసమాన ప్రయోజనాలను పొందగలవు. అదే సమయంలో, ప్రతి మౌలిక సదుపాయాల విస్తరణ వలే, ఎఐ డేటా సెంటర్లకు కూడా తీవ్రమైన సవాళ్లు ఉన్నాయి. ఎఐ డేటా సెంటర్లు చాలా ఎక్కువ విద్యుత్తును వినియోగించుకుంటాయి. 2030 నాటికి భారతదేశంలో డేటా సెంటర్ లోడ్ 1.2 జిడబ్ల్యు నుండి 4.5 జిడబ్ల్యుకు అవసరమవుతుందని, ఎఐ-డ్రివెన్ ఫెసిలిటీలు మాత్రమే సంవత్సరానికి అదనంగా 40 50 టెరావాట్ -గంటల (టిడబ్ల్యుహెచ్) విద్యుత్తును వినియోగించగలవని అంచనా. డేటా సెంటర్లు 2030 నాటికి భారతదేశం మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో దాదాపు 5 శాతాన్ని వినియోగిస్తాయని నివేదికలు హెచ్చరిస్తున్నాయి. దాదాపు 13.5 జిడబ్ల్యు వరకు ఎలక్ట్రిసిటీ డిమాండ్ ను చేరుకోవచ్చు. ప్రస్తుత ఎలక్ట్రిసిటీ గ్రిడ్‌పై ఈ ఒత్తిడి, భారీ స్థాయి విద్యుత్ కోతలకు లేదా వోల్టేజ్ అస్థిరతకు కారణం కావచ్చు. డేటా సెంటర్లు అధిక ఉష్ణోగ్రతను నియంత్రించుకోవడానికి భారీ మొత్తంలో నీటిని ఉపయోగిస్తాయి. 2024లో భారతదేశపు డేటా సెంటర్లు సుమారు 150 బిలియన్ లీటర్ల నీటిని వినియోగించుకున్నాయి. అలాగే 2030 నాటికి ఈ సంఖ్య 358 బిలియన్ లీటర్లకు దాదాపు రెట్టింపు లేదా మూడు రెట్లు అవుతుంది. ఒక్క డేటా సెంటర్ రోజుకు సుమారు 20 లక్షల లీటర్ల నీటిని ఉపయోగించే అవకాశం ఉంది. ఇప్పటికే తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటున్న భారతదేశంలో, ఇది స్థానిక జలాశయాలను మరింత దెబ్బతీస్తుంది. పెద్ద నగరాల్లో డేటా సెంటర్లు కేంద్రీకృతమై ఉండటం వలన ఈ నీటి సంక్షోభం మరింత తీవ్రమవుతుంది. కార్బన్ ఉద్గారాలతోపాటు, ఇంకా పర్యావరణానికి ఇతర నష్టాలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఇ -వేస్ట్ ఉత్పత్తి చేసే దేశం. జిపియులు అలాగే ఎఐ హార్డ్‌వేర్ ర్యాపిడ్ రీప్లేస్‌మెంట్ ఎలక్ట్రానిక్ వేస్ట్ సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది. అంతేకాకుండా, దక్షిణాసియాలో చాలా వరకు ఎఐ విస్తరణ దృశ్యాలు ఇప్పటికీ స్థిరత్వ పరిగణనలను పూర్తిగా విడిచిపెడుతున్నాయి. ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోని 20 శాతం డేటాను సృష్టిస్తుండగా, ప్రపంచంలోని డేటా సెంటర్లలో కేవలం 3 శాతం మాత్రమే ఇక్కడ ఉన్నాయి. ఇది పెద్ద వృద్ధి అవకాశాన్ని సూచిస్తుంది. కానీ భారీ మౌలిక సదుపాయాల పెట్టుబడులు అవసరమవుతాయి. వాణిజ్య దృక్కోణం నుండి, ఇది లాభదాయకంగా కూడా ఉంటుంది. పెద్ద- స్థాయి జిపియు మోహరింపులు 25.5 శాతం నుండి 28 శాతం వరకు అంతర్గత రాబడి రేటును సృష్టించగలవు. ఇది పెట్టుబడిని ఆకర్షిస్తుంది. వచ్చే ఐదేళ్లలో దేశంలో డేటా సెంటర్ కెపాసిటీ సుమారు 1.6 జిడబ్ల్యు నుండి 5 జిడబ్ల్యుకు చేరుకోబోతోంది. ఇది పెట్టుబడిదారులు అలాగే టెక్నాలజీ సంస్థలకు ఒక సువర్ణ అవకాశం కూడా. మరిన్ని కనుగొనండి బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ జాతీయ వార్తలు వార్తల వీడియోలు భారతదేశం తన డేటా సెంటర్ సామర్థ్యాన్ని విస్తరించడం ద్వారా తన కృత్రిమ మేధ లక్ష్యాలను సాధించాలనుకుంటోంది. ఇది అమలు చేయబడిన భారీ పెట్టుబడులు నిస్సందేహంగా ఆర్థిక వ్యవస్థను పునరుజ్జీవింపజేస్తాయి, సాంకేతిక రంగాన్ని ముందుకు నడిపిస్తాయి. అయితే, దీని కోసం అధిక విద్యుత్, భారీ మొత్తంలో నీటి వినియోగం వల్ల కలిగే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడం చాలా అవసరం. భారతదేశం 2030 నాటికి 50 శాతం పునరుత్పాదక ఇంధన లక్ష్యాన్ని చేరుకున్నప్పటికీ, ఎఐ వృద్ధి ఆ ఇంధన పునాదులను పరీక్షించనుంది. అదే విధంగా, తీవ్ర నీటి కొరత ఉన్న దేశంలో, సాంప్రదాయ జల శీతలీకరణ ప్రత్యామ్నాయాలు ఇకపై సాధ్యం కాకపోవచ్చు. అలాగే, నివేదికల ప్రకారం, ప్రస్తుతం రాష్ట్ర స్థాయి డేటా సెంటర్ విధానాలలో సస్టైనబిలిటీ ప్రొవిజన్లు చాలా తక్కువగా ఉన్నాయి. భారతదేశం విజయం సాధించాలంటే, ఈ అంతరాలను వెంటనే పూడ్చుకోవాలి.

## మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని ధర్నా

### - పార్టీలకతీతంగా రాస్తా రోకో, నిరసన తెలిపిన గ్రామస్తులు



ఎండపల్లి, జూన్ 01 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండల కేంద్రం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు తేదీ 25.07.2024 రోజున ప్రొసిడింగ్ నంబర్ సి/146/2022 ప్రొసిడింగ్ ఇచ్చారని మొత్తం జిల్లాలో కోట్ల 5.72 లక్షలు మంజూరు అయ్యాయని అందులో బీర్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 1.43 లక్షలు, బుగ్గారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 1.43 లక్షలు, భీమారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 1.43 లక్షలు, ఎండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 1.43 లక్షలు మంజూరు అయ్యాయని అప్పటి సర్పంచ్ మారం జలంధర్ రెడ్డి తెలిపారు. ఎండపల్లి మండల కేంద్రం లో కాకుండా ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాజారాంపల్లె గ్రామానికి తరలించుకపోతున్నారని సోమవారం రోజున భూమి పూజ చేస్తున్నట్లు తెలవడం తో అందరూ పార్టీలకతీతంగా కరీంనగర్-రాయపట్నం రహదారి పై ఆదివారం రోజున రాస్తారోకో చేస్తూ నిరసన తెలిపి ధర్నా నిర్వహించారు. ఎండపల్లి గ్రామ సర్పంచ్ మారం సునీత-జలంధర్ రెడ్డి ఆధ్వర్యం లో పార్టీల కతీ తంగా ధర్నా నిర్వహించారు. ధర్నా నిర్వహించడంతో ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపో యాయి విషయం తెలుసుకున్న ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ పోలీస్ సిబ్బందితో వచ్చి రాస్తారోకో నిరసన ధర్నా ను విరమింప చేశారు నిలిచి ఉన్న వాహనాలను ఎస్సై పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాలను క్లియర్ చేశారు. గ్రామ సర్పంచ్ మారం సునిత జలంధర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఇప్పటికైనా మండల కేంద్రం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి భూమి పూజ చేస్తే ఎండపల్లి ప్రజల మనో భావాలు దెబ్బతిన కుండా ఉంటాయని అలా కాకుండా రాజారాంపల్లి గ్రామం లో భూమి పూజ చేసినట్లయితే ఎండపల్లి ప్రజల మనోభావాలు దెబ్బ తింటాయని ఎండపల్లి గ్రామ సర్పంచ్ మారం సునీత జలంధర్ రెడ్డి తెలిపారు. అలా కాకుండా రాజారాంపల్లి గ్రామం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి భూమి పూజ చేస్తానంటే చూస్తూ ఊరుకోమని అడ్డుకుంటామని రేపు ఇదే రహదారిపై వంటా వార్పు ఉంటుందని గ్రామ సర్పంచ్ మారం సునీత-జలంధర్ రెడ్డి తెలిపారు. ఈ రాస్తారోకో నిరసన ధర్నా కార్యక్రమం లో ఎండపల్లి గ్రామ సర్పంచ్ మారం సునీత-జలాందర్ రెడ్డి, ఉప సర్పంచ్ దాసరి కళ్యాణి-కొమురయ్య, వార్డు సభ్యులు, ఎండపల్లి మాజీ ఎంపీటీసీ మారం నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ ఏలేటి కృష్ణారెడ్డి, కుంట మల్లారెడ్డి, కనుకుట్ల వెంకటరెడ్డి, తుమ్మల రమణారెడ్డి, తనుగుల జగతి, ముస్కు రాజేశ్వర్ రెడ్డి, పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నట్లు ఎండపల్లి గ్రామ సర్పంచ్ మారం సునీత-జలంధర్ రెడ్డి తెలిపారు.

## ఉద్యోగ పెన్షన్ల డబ్బులు ఉపాధ్యాయుల ఖాతాలకు జమ చేయాలి

### - తక్షణమే హెల్త్ కార్డుల జారీ నిలిపివేయాలి, మినహాయించిన డబ్బులు ఖాతాలకు జమ చేయాలి
### - తెలంగాణ స్టేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల డిమాండ్

ధర్మపురి, జూన్ 01 : ( ప్రజా కలం ప్రతినిధి )

తక్షణమే హెల్త్ కార్డుల జారీ నిలిపివేయాలి. మినహాయించిన డబ్బులు వెంటనే ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షన్ల ఖాతాలకు జమ చేయాలని తెలంగాణ స్టేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల డిమాండ్ ఆరోగ్య కార్డుల మార్గ దర్శకాలు జారీ కాలేదు, హస్ప త్రుల తో చర్చలూ లేవు, హెల్త్ కార్డుల కొరకు ఉద్యోగ ఉపా ధ్యాయ పెన్షనర్లు ఇంకా తమ తమ ఐచ్చికాల నమోదు ప్రక్రియ ఇంకా పూర్తికాలేదు అయినా కూడా మే నెల జీతం నుంచి డబ్బులు ఎలా మినహాయి స్తారు ? మరి ఇంత వేగంతో



ప్రభుత్వం మాకు రావాల్సిన 5 డీఏలను ఎందుకు చెల్లించడం లేదు? సుమారు 3 సంవత్సరాల కాలం నుండి ఉద్యోగ ఉపా ధ్యాయ పెన్షనర్లకు అమలు కావ లసిన ( 1 జులై 2023 నుండి ) అమలు కావలసిన నూతన వేతన సవరణ ఎందుకు మర్చి పోయినట్లు ప్రభుత్వం ఇకనైనా కళ్లు తెరవాలి ఉద్యోగ ఉపాధ్యా యుల పెన్షనర్లు ప్రభుత్వ దోపిడీని గుర్తు పట్ట లేనంత అమాయకు లని అనుకుంటు న్నారా కొన్ని భజన సంఘాలను కాకుండా అన్ని సంఘాలను పిలిచి వెంటనే పెద్ద ఎత్తున సమావేశాలు నిర్వ హించి హెల్త్ కార్డు పై చర్చించిన తర్వాతే నిర్ణయించుకోవాలి. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు ఈ పథకం లో చేరాలా లేదా అనే ఆప్షన్ ఉపాధ్యాయుల కే వదిలివేయాలి. ఏకపక్ష నిర్ణ యాలు నరికాదు భజన సంఘాల తో సమావేశాలను ఒప్పుకోమని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ ఉపా ధ్యాయ పెన్షనర్ల లో ఆక్రోషం ఆగ్రహం అసమ్మతి పెరిగి పోయింది. ముఖ్య మంత్రి వెంటనే ఈ పథకాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలి చర్చల అనంత రమే నిర్ణయం తీసుకోవాలి హెల్త్ కార్డులు పక్కకు పెట్టి ముందు 5 డిఏలు వేతన సవరణ పై తేల్చాలి. హెల్త్ కార్డుల పేరు తో మినహాయించిన డబ్బులు వెంటనే ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్లు ఖాతాలకు డబ్బులు జమ చేయాలి టిఎస్టి యు డిమాండ్ చేస్తున్నది. ఆరోగ్య కార్డుల పేరుతో మే నెల జీతం నుండి మినహాయించిన ఒకటి పాయింట్ ఐదు శాతం డబ్బును వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షన్లు ఖాతాలకు జమ చేయాలని తెలంగాణ స్టేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మహమ్మద్ అబ్దుల్లా, చందూరి రాజిరెడ్డి డిమాండ్ చేశారు.

## వ్యవసాయ బావిలో పడిపోయిన థార్ కారు

### ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ చూస్తూ కార్ డ్రైవింగ్ - కారులో చిక్కుకొని యువకుని మృత్యువాత



జగిత్యాల ప్రతినిధి జూన్ 1 (ప్రజాకలం)

జగిత్యాల మండలం మోర పెల్లి సమీపంలో కారు అదుపు తప్పి వ్యవసాయ బావిలో పడిపోవడంతో జగిత్యాల పట్టణంలోని బైపాస్ రోడ్ నివసిస్తున్న దాసరి అరుణ్ (25) అనే యువకుడు మృత్యువాత పడ్డాడు. అయితే కారులో ప్రయాణిస్తున్న మరో ఇద్దరు యువకులు ప్రాణాపాయం నుండి సురక్షితంగా బయటపడ్డారు. రాత్రిపూట జరిగిన ఈ ఘటనకు సంబంధించి వాహనం వ్యవసాయ బావిలో పడిపోవడంతో గమనించిన రైతులు ఇద్దరు యువకులను బయటకు తీసిన దాసరి అరుణ్ కారుల చిక్కుకోవడంతో దుర్మరణం పాలయ్యాడని తెలుస్తోంది. అయితే ఐపిఎల్ ఫైనల్ మ్యాచ్ ను ఫోన్‌లో వీక్షిస్తూ డ్రైవ్ చేస్తుండగా అత్యంత వేగంగా వెళ్లే థార్ కార్ అదుపుతప్పి పక్కనే ఉన్న వ్యవసాయ బావిలో పడిపోయిందని తెలుస్తోంది. బావిలో చిక్కుకున్న నివేశ్, అశ్విన్ అనే స్థానిక రైతులు యువకులను బయటకు తీశారు. ఘటన రాత్రిపూట జరగడంతో సహాయక చర్యలకు ఇబ్బందిగా మారిన పోలీసులు, ఫైర్ స్టేషన్ సిబ్బంది సహాయక చర్యలను వెంటనే చేపట్టి కారు కారులో చిక్కుకున్న అరుణ్ మృతదేహాన్ని బయటకు తీశారు. కాగా కారు వ్యవసాయ బావిలో పడిపోయిందన్న విషయం తెలుసుకున్న యువకుని స్నేహితులు, స్థానికులు పెద్ద సంఖ్యలో భావి వద్దకు చేరుకొని పోలీసు సహాయక చర్యలను వీక్షించారు.







## ఇందిరమ్మ చీరలను సద్వినియోగం చేసుకోవాలి

### - మున్సిపల్ చైర్మన్ మైలరపు లింబాద్రి



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 1 (ప్రజాకలం)

దసరా కానుకగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ చీరలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ మైలరపు లింబాద్రి తెలిపారు. మెట్ పల్లి వాసవి గార్డెన్ లో 18 వ వార్డులో వార్డు మహిళా మండలి సభ్యులకు మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి వార్డు కౌన్సిలర్ చర్లపల్లి మీనా సుఖేందర్ గౌడ్ లు మహిళ సమాఖ్య సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. అనంతరం చైర్మన్ మైలరపు లింబాద్రి మాట్లాడుతూ ఇందిరమ్మ చీరలను పట్టణ మహిళ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఆడబిడ్డలకు దసరా కానుకగా చీరలు ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని, ఆ సమయంలో ఎన్నికలు ఉన్నందున వాయిదా వేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ చీరలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పి పుల్ల శోభారాణి, పల్లవి, సరిత సమైక్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 1 (ప్రజాకలం) సాధారణ బదిలీలో భాగంగా మెట్ పల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోత్కురి సురేష్ సిద్దిపేట జిల్లా వర్గల్ మండలంకు బదిలీ పై వెళ్లారు. మెట్ పల్లి నూతన యంపీడీఓ గా కోరుట్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారి వోదెల రామకృష్ణ సోమవారం భాధ్యతలు స్వీకరించారు.



## మెట్‌పల్లి 3వ వార్డులో కౌన్సిలర్ బత్తుల నరేష్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 1 (ప్రజాకలం)

పట్టణంలోని 3వ వార్డు ఇందిరానగర్‌లో సోమవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ బత్తుల నరేష్ ఆధ్వర్యంలో ఇందిరానగర్ మాల సంఘం భవనంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డుకు చెందిన పలువురు మహిళలకు కౌన్సిలర్ చేతుల మీదుగా చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బత్తుల నరేష్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని తెలిపారు. వార్డు అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వాలు అందించే పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ముఖ్య నాయకులు, మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ



మెట్ పల్లి కోరుట్ల ప్రతినిధి జూన్ 1 (ప్రజాకలం) పట్టణంలోని 24.వ వార్డులో వార్డు కౌన్సిలర్ పూదారి జ్యోతి సుధాకర్ ఆధ్వర్యంలో వార్డులో మహిళసమాఖ్య సంఘాల సభ్యులకు కౌన్సిలర్ పూదారి జ్యోతి సుధాకర్ ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ పి శారద చర్లపల్లి రాజ మంజుల, కోయల్కర్ లక్ష్మి, పడిగే లక్ష్మి, కుండబత్తిని పద్మ, శోభ, లావణ్య, రాజశ్రీ, రాధా, పోచమ్మ, సమైక్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత రక్త పరీక్షల శిబిరానికి విశేష స్పందన

రుద్రంగి, జూన్ 01,(ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామానికి చెందిన జక్కు గంగాధర్ కుమారుడు రుద్ర నయన్ జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం ఉచిత రక్త పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేసారు. జేజి డయాగ్నస్టిక్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుర్ర శంకర్‌తో పాటు ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు, వృద్ధులు పాల్గొనగా, దాదాపు 50 మందికి పైగా ఉచిత రక్త పరీక్షలు చేయించుకున్నారు. గ్రామ ప్రజల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకునేందుకు అవసరమైన రక్త పరీక్షలు నిర్వహించారు. రుద్ర నయన్ జన్మదినం సందర్భముగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల జక్కు గంగాదర్ ని పలువురు ప్రశంసించారు.



## ఇండియన్ అగ్నివీర్ పరీక్షలో విజయం సాధించి ఎంపికైన యువకులు

**- ఎంపికైన యువకులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి కొప్పుల**



ధర్మారం, జూన్ 01 : ( ప్రజా కలం ప్రతినిధి )

ధర్మారం మండల కేంద్రానికి చెందిన వేల్పుల విజయ్, మేడవేణి అజయ్, సంకరి అజయ్ అనే ముగ్గురు యువకులు ఇండియన్ అగ్నివీర్ పరీక్షలో విజయం సాధించి సెలెక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా సోమవారం రోజున మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆ ముగ్గురు యువకులను శాలువతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అగ్నిపథ్ పథకం కింద భారత సైన్యం లో చేరే ఈ యువకుల విజయం మండల వ్యాప్తంగా గర్వకారణంగా ఉందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కొనియాడారు. దేశసేవ చేయడం గొప్ప గౌరవం అని ముగ్గురినీ అభినందించారు. ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి వెంట పిఏసిఎస్ ఛైర్మన్ ముత్యాల బలరామ్ రెడ్డి, మోహన్ రెడ్డి, రాసూరి శ్రీధర్, బుచ్చి రెడ్డి, రాంబాబు, ఆవుల శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ లత, కూరపాటి శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రముఖులు, యువకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ కు సన్మానం



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 1 (ప్రజాకలం) వేములవాడ పట్టణంలో ఆర్య వైశ్య వాసవి నిత్యన్న సత్రం సంఘం ప్రత్యేక కార్యవర్గ సమావేశంలో సోమవారం జరిగింది. ఈ సమావేశంలో మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్, సంఘ ఆర్గనైజింగ్ సెక్రటరీ మైలారపు లింబాద్రి ని శాలువ, గజమాల వేసి సన్మానించారు. ఆర్యవైశ్య వాసవి నిత్యాన్న సత్రం సంఘ సభ్యునిగా ఉన్న లింబాద్రి మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నిక కావడం పట్ల లింబాద్రి ని సన్మానించి సత్కరించారు

## తెలంగాణ గళం దినపత్రికలో వెలుగు గంగాధర్ కు ఉత్తమ జర్నలిస్టు అవార్డు




ధర్మపురి, జూన్ 01 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం గాదేపల్లి గ్రామానికి చెందిన వెలుగు గంగాధర్ తెలంగాణ గళం దినపత్రిక లో విలేకరుగా చేస్తూ ధర్మపురి నియోజకవర్గం తెలంగాణ గళం పత్రికకు చేసిన సేవలకు గాను తెలంగాణ గళం దినపత్రిక తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా ఉత్తమ విలేకరు అవార్డు అందుకోవడం జరిగింది. ఇలా అవార్డు రావడానికి నియోజకవర్గం లోని ప్రజలు అన్ని పార్టీల నాయకులు సహకారం అందించడం వల్లనే ఈ అవార్డు వచ్చిందని తెలంగాణ గళం దిన పత్రిక సంస్థకు, నియోజకవర్గం ప్రజలకు వెలుగు గంగాధర్ కృతజ్ఞతలు తెలిపారు.

## త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలి

**- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**- గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల ప్రతినిధి జూన్ 1 (ప్రజాకలం)

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పలు ఫిర్యాదులను పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 16 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై న్యాయపరంగా, పారదర్శకంగా విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలోకి వచ్చే సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని, విచారణలో ఎటువంటి లోపం ఉండకూడదని సూచించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులను స్వీకరించి, క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించడం జరుగుతోందన్నారు.



# ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడం నిషేధం

**- నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టం ప్రకారం జరిమానా విధిస్తాం**

**- జాతీయ పొగాకు నియంత్రణపై అవగాహన సదస్సు**

జగిత్యాల ప్రతినిధి జూన్ 1 (ప్రజాకలం)

ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడం నిషేధం. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టం ప్రకారం జరిమానా విధిస్తాం అని అదనపు కలెక్టర్ రాజాగౌడ్ హెచ్చరించారు. జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయాల సముదాయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ శ్రీ బి.రాజా గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్. జి. సుజాత అధ్యక్షతన జరిగిన సమావేశంలో అడిషనల్ కలెక్టర్ బి. రాజా గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఏటా మే 31న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటాం. ఈ ఏడాది 'పొగాకు పరిశ్రమ కుట్రల నుండి పిల్లలను రక్షిద్దాం' అనే నినాదంతో అవగాహన కల్పిస్తున్నాం. పొగాకు వాడకం వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు, ఊపిరితిత్తుల వ్యాధులు వస్తున్నాయి. యువత పొగాకు, గుట్కా, ఖైనీ, సిగరెట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడం నిషేధం. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టం ప్రకారం జరిమానా విధిస్తాం అని హెచ్చరించారు. డాక్టర్ సుజాత మాట్లాడుతూ జిల్లాలో కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నాం. జిల్లా ఆసుపత్రిలో 'పొగాకు విముక్తి కేంద్రం'




ఏర్పాటు చేశాం. పొగాకు అలవాటు మానుకోవాలనుకునే వారు కౌన్సెలింగ్ కోసం సంప్రదించవచ్చు. టోల్ ఫ్రీ నంబర్ 1800-11-2356 కు కాల్ చేసి సలహాలు పొందవచ్చు. పాఠశాలల చుట్టూ 100 గజాల పరిధిలో పొగాకు ఉత్పత్తులు అమ్మడం నేరం"అని తెలిపారు. అనంతరం అధికారులు, సిబ్బంది అందరితో పొగాకు రహిత జీవితం గడపాలని, ఇతరులను చైతన్యపరచాలని ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా వ్యాప్తంగా డ్రగ్ ఇన్స్పెక్టర్లు, పోలీస్, మున్సిపల్ శాఖలతో కలిసి చట్టం అమలుకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తామని తెలిపారు. పొగాకు రహిత జగిత్యాల జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,ఎన్ సి డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాజేందర్ రెడ్డి,డి ఆర్ డి ఓ రఘువరన్, జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్,హెల్త్ ఎడ్యుకేటర్ తరాల శంకర్, ఎన్ సి డి కోఆర్డినేటర్ మురళి, శ్యామ్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి

**- మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని 24 గంటల్లో అన్ లోడింగ్ చేయాలి**

**- : జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



జగిత్యాల ప్రతినిధి జూన్ 1 ( ప్రజాకలం)

జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా ధర్మపురి మండలం జైన, దొంతపూర్ గ్రామాల్లో బీర్పూర్ మండల కేంద్రం, తుంగూరు గ్రామాల్లో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం తూకం, నిల్వ, రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. అలాగే రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## లాటరీ ద్వారా 'హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ సీట్ల కేటాయింపు

**-జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి**

పెద్దపల్లి,జూన్ 01:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

2026-27 విద్యా సంవత్సరానికి హైదరాబాద్ లోని బేగంపేట,రామంతా పూర్ పబ్లిక్ స్కూల్లలో 1వ తరగతి ఇంగ్లీష్ మీడియంలో సీట్ల కేటాయింపు లాటరీ పద్ధతిలో పూర్తి చేశామని జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట నందు ప్రవేశాల కొరకు లాటరీ పద్ధతిన ఎంపిక ప్రక్రియను చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి మాట్లాడుతూ జిల్లాకు చెందిన ఎస్సీ విద్యార్థిని,విద్యార్థులకు మొత్తము (2)సీట్లు కేటాయించడం జరిగిందని అన్నారు. ఆసక్తి,అర్హత ఉన్న వారి నుంచి దరఖాస్తులను స్వీకరించామని,కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా



కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో, తల్లిదండ్రుల సమక్షంలో లాటరీ పద్ధతిన హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రవేశాల కోసం విద్యార్థులను ఎంపిక చేసామని అన్నారు. ఒకటవ తరగతిలో రాంపల్లి గ్రామానికి చెందిన కారాసి ఆత్ర,గోదావరిఖని కి చెందిన జంజర్ల సుహాసిని లను లక్కీ డ్రాప్ ద్వారా ఎంపిక చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అధికారి ఎం.రవీందర్,విద్యాశాఖ అధికారి జి.శారద,అదనపు షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి శ్రావణ్ కుమార్,విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి

**- జిల్లా కలెక్టర్ కు టీయూడబ్ల్యూజే-ఐజేయు వినతి**



పెద్దపల్లి,జూన్ 01:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే-ఐజేయు పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్, జిల్లా అధ్యక్షులు మల్లావర్జుల వంశీ విద్యానంద్,జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్ కలెక్టర్‌తో మాట్లాడుతూ పెద్ద,మధ్య,చిన్న తరగతి పత్రికలకు,ఎలక్ట్రానిక్ మీడియాకు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న మండల రిపోర్టర్లందరికీ సీఎ సర్టిఫికెట్ తో ఎటువంటి సంబంధం లేకుండా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పోలీస్ కమిషనరేట్,సింగరేణి,ఎన్టీపీసీ,ఆర్ఎఫ్సీఎల్ వంటి ప్రతిష్టాత్మక రంగాలు ఉండటంతో పాటు మూడు మండలాలు విస్తరించి ఉన్నాయని,ఈ నేపథ్యంలో అక్కడ ప్రధాన పత్రికలకు రాత్రింబవళ్లు శ్రమిస్తున్న 9 మంది ప్రతినిధులకూ అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వడం ఎంతో అవసరమని కలెక్టర్ కు వివరించారు. మొదటి విడతలో కమిటీ ఆమోదించినప్పటికీ కొందరు నిజమైన వర్కింగ్ జర్నలిస్టులను పక్కన పెట్టారని, వారి వివరాలపై మరొకసారి క్షుణ్ణంగా పరిశీలన జరిపి కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ప్రింట్ అయ్యి వివిధ కారణాలతో హోల్డ్‌లో పెట్టిన అక్రిడేషన్ కార్డులను సైతం వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రింట్ మీడియాలో నియోజకవర్గ స్థాయి కార్డులను తొలగించడం వల్ల రిపోర్టర్లంతా ప్రస్తుతం మండల స్థాయి కార్డులు పొందాల్సి వస్తోందని,వారందరికీ ప్రయాణ ఇబ్బందులు కలగకుండా స్టేట్ బస్ పాస్ లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల హక్కుల రక్షణకు,సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ను కోరారు. సంఘం నాయకుల విజ్ఞప్తిపై కలెక్టర్ కోయ శ్రీహర్ష సానుకూలంగా స్పందించారు. వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు టికె శ్రీనివాస్,సామల హరికృష్ణ,మండల అధ్యక్ష,కార్యదర్శులు వీరమల్ల విద్యాసాగర్ రావు,ఆకుల రమేష్,జిల్లా నాయకులు పులిపాక రామకృష్ణ,తగరం రాజు,ముత్యాల నర్సయ్య,కొమురవెల్లి భాస్కర్,గాదె బాలయ్య, మృత్యుంజయ, కొండ లింగమూర్తి,తిరుమల సురేష్, జైపాల్,మోదుంపల్లి సాగర్,కిరణ్, ముఖేష్,తదితరులు పాల్గొన్నారు.

## మిగిలిన సీట్ల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 1(ప్రజా కలం)

మైనారిటీ కళాశాల లో ఎంపీసీ, బైపీసీ మొదటి మరియు రెండవ సంవత్సరం లో మిగిలిన సీట్ల కొరకు ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ కేటగిరి ల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు అర్హులైన విద్యార్థులు ఈ నెల 6వ తేది లోపు దరఖాస్తులను కళాశాల కార్యాలయం లో సమర్పించాలని వారు తెలిపారు. పూర్తి వివరాలకు 7396761127, 8985023933 సంప్రదించాలని వారు కోరారు

## మెట్ పల్లి 20వ వార్డులో ఇందిరమ్మ చీరల పంపిణీ



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 1 (ప్రజాకలం) పట్టణంలోని 20వ వార్డులో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంను నిర్వహించారు. పట్టణంలో వార్డు కౌన్సిలర్ మాసుల ప్రవీణ్ ముఖ్యఅతిథిగా హాజరై, కాలనీకి చెందిన మహిళలకు తన చేతుల మీదుగా చీరలను అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాసుల ప్రవీణ్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్క లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరవేయడమే తమ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. వార్డు సమగ్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నిరంతరం కట్టుబడి ఉంటామన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఇందిరమ్మ చీరల పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పంపిణీ కార్యక్రమంలో వార్డుకు చెందిన ముఖ్య నాయకులు, కాలనీ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## కార్యదర్శి ప్రశాంత్ సేవలు అభినందనీయం

**- జగ్గాసాగర్ గ్రామ కార్యదర్శికి ఘన సన్మానం**



మెట్‌పల్లి, రూరల్,జూన్ 01:(ప్రజా కలం):జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండల పరిధిలోని జగ్గాసాగర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈర్నపల్లి ప్రశాంత్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా గ్రామంలో ఆయనకు ఘన వీడ్కోలు పలికారు. గత ఆరేళ్లుగా జగ్గాసాగర్ గ్రామ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించి, బదిలీపై వెళ్తున్న ప్రశాంత్‌ను గ్రామ యువకులు, ప్రజాప్రతినిధులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యువజన నాయకుడు డాకురి వెంకటేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం కార్యదర్శి ప్రశాంత్ అనునిత్యం శ్రమించారని కొనియాడారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అర్హులకు అందిస్తూ, గ్రామ పురోభివృద్ధికి ఆయన అందించిన సేవలు ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుల్ల సాయగౌడ్, ఉపసర్పంచ్ లక్మ చిన్నయ్య, వార్డు సభ్యురాలు నిమ్మల సాయమ్మ, యాదాద్రి నృత్య కళానికేతన్ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెన రఘుపతి ఆచార్యులు, నాయకులు డబ్బ గంగారెడ్డి, యువజన నాయకులు ముదాం అనీల్, నిమ్మల శశాంక్, కారోబార్లు బొల్లె రాకేష్, మండలోజి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ వేడుకలకు సర్వం సిద్ధం

**- అవతరణ దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి,జూన్ 01:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పెద్దపల్లి జిల్లాలో వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో చేస్తున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జూన్ 2న రాష్ట్రం ఆవిర్భవించి 12 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జూన్ 2న జరిగే అవతరణ దినోత్సవ వేడుకలకు ప్రభుత్వ విప్ శాసన సభ్యులు చింతకుంట విజయ రమణారావు ముఖ్యఅతిథిగా హాజరు అవుతారని,ఉదయం 7.45 గంటలకు ముఖ్య అతిథి కలెక్టరేట్ కు చేరుకుంటారని,ఉదయం 7.50 గంటలకు గౌరవ వందనం,ఉదయం 7.51 నుంచి 7.58 వరకు అమరవీరులకు నివాళి ఉంటుందని అన్నారు. వేడుకలలో ఉదయం 8 గంటలకు జాతీయ పతాకావిష్కరణ,జాతీయ గీతాలపన,తెలంగాణ జీతాలపన కార్యక్రమాలు ఉంటాయని,ఉదయం 8.16 నుంచి 8.20 వరకు పరేడ్ ఉంటుందని,అనంతరం ముఖ్య అతిథి తన సందేశం అందిస్తారని కలెక్టర్ తెలిపారు. అనంతరం ప్రశంసా పత్రాల పంపిణీ ఉంటుందని అన్నారు. అవతరణ దినోత్సవ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందిగా పూర్తి చేయాలని,సౌండ్ సిస్టం,విద్యుత్ సరఫరా,డయాజ్,టెంట్,బ్యారికేడ్లు వంటి ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట అదనపు డీసీపీ రామ్ రెడ్డి,జిల్లా పౌర సరఫరా అధికారులు శ్రీనాథ్,శ్రీకాంత్,పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య,మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,తహసిల్దార్ రాజయ్య,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి**



పెద్దపల్లి,జూన్ 01:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా,తెలంగాణ అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ వారోత్సవాలను జూన్ 1 నుండి జూన్ 12 వరకు నిర్వహిస్తున్నామని జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి తెలిపారు.?సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి మొక్క నాటి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.?ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, రాబోయే 12 రోజుల పాటు జిల్లా అంతటా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.అనంతరం అటవిశాఖ ఆధ్వర్యంలో,రాంపల్లి,ఏ క్లాస్పూర్ గ్రామాలలో ప్రజలకు పర్యావరణ అవగాహన సదస్సులను,అగ్ని ప్రమాదాల వల్ల జరిగే నష్టాలను,పర్యావరణ సమతుల్యత గురించి వివరించారు.?ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.ప్రకాష్ అటవీ శాఖ అధికారులు ఈ.సతీష్ కుమార్,వినయ్ నాయక్,దేవదాస్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## హిందూ వాహిని జిల్లా అధ్యక్షుడిగా ఉయ్యాంకార్ సాయి కుమార్

పెద్దపల్లి,01జూన్:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) హిందూ వాహిని పెద్దపల్లి జిల్లా నూతన అధ్యక్షుడిగా ఉయ్యాంకార్ సాయి కుమార్ నియమితులయ్యారు.నిన్న



భాగ్యనగరంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర హిందూ వాహిని సమావేశంలో ఈ మేరకు ఆయనను జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ అధికారిక ప్రకటన చేశారు.గత కొన్ని సంవత్సరాలుగా హిందూ వాహిని సంస్థలో అంకితభావంతో పనిచేస్తున్న సాయి కుమార్ సేవలను గుర్తించి రాష్ట్ర కమిటీ ఈ బాధ్యతలను అప్పగించింది.ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు సాయి కుమార్ మాట్లాడుతూ హిందూ ధర్మం కోసం,హిందువుల ఐక్యత కోసం హిందూ వాహిని ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.ప్రతిక్షణ హిందువుల పక్షాన ఉంటూ సనాతన ధర్మ రక్షణకై నిరంతరం పోరాటం చేస్తానని,అనాదు ఎదుర్కొన్న అక్రమ కేసులకే భయపడలేదని,ఇకముందు కూడా దేనికీ భయపడబోనని ఆయన ధీమా వ్యక్తం చేశారు.కార్యకర్త స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు తన వెంటే ఉంటూ ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.హిందూ వాహిని నగర అధ్యక్షుడు నుండి జిల్లా ఉపాధ్యక్షుడి వరకు బాధ్యతలు నిర్వహించిన తనపై నమ్మకంతో,జిల్లా అధ్యక్షుడిగా పెద్ద బాధ్యతలు అప్పగించిన తెలంగాణ రాష్ట్ర సంఘటక్ ముదుపు యాదిరెడ్డి కి,రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున్ కి సాయి కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మత్స్యశాఖ అధ్యక్షులుగా పంతాడి అంజి



ప్రజాకలం ప్రతినిధి ఎటపాక, జూన్ 01:

పోలవరం జిల్లా ఎటపాక మండలంలో మత్స్యశాఖ ఎన్నికలు సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలలో మత్స్య శాఖ అధ్యక్షులుగా పంతాడి అంజి ని ఏకగ్రీవంగా ఎన్నికగా ఉపాధ్యక్షులుగా మల్లాది గణిరాజు జనరల్ సెక్రటరీగా కామాది రాము బాడీ మెంబర్స్ మనకపల్లి అయ్యప్ప,కామాడి రాజు, అంగ మల్లేష్, రచ్చరామకృష్ణ, రచ్చ చిన్న శ్రీను మల్లాది దుర్గాప్రసాద్ ఎన్నుకోబడ్డారు. ఈ నూతన కమిటీకి పలువురు అభినందనలు తెలిపారు.

## ప్రతికూలికి వందరోజుల ఉపాధి కల్పించాలి

**సిపిఎం డిమాండ్**

గద్వాల ప్రతినిధి జూన్ 1 (ప్రజా కలం న్యూస్)వివిజి రాంజి పథకంలో పనిచేస్తున్న కుటుంబానికి కాకుండా ప్రతికూలికి వంద రోజుల ఉపాధి కల్పించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. సోమవారం గద్వాల మండలం పరిధిలోని తెలుగోనిపల్లి గ్రామంలో ఉపాధి కూలీలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిజి రాంజి పథకంలో కుటుంబానికి ఒక్కరికే ఉపాధి కల్పిస్తున్నారని, ఆ విధంగా కాకుండా కుటుంబంలోని ప్రతి ఒక్క కూలికి వంద రోజులు నిరవధికంగా ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. కూలీలకు నిరంతరం ఉపాధి చూపించడం లేదని 15 రోజులకోసారి నెల రోజులకు ఒకసారి విరామం ఇచ్చి పని నిర్వహించడం వల్ల కూలీలకు ఉపాధి పై ఉన్న నమ్మకం సన్నగిల్లుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ సీజన్ తో సంబంధం లేకుండా వేసవి కాలం నుండి నిరవధికంగా 100 రోజులు కూలీలకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.

గ్రామీణ ప్రాంతాలలోని భూస్వాముల మెప్పుకోసం ప్రభుత్వం వ్యవసాయ సీజన్ లో పనికి కల్పించడం లేదని ఇది సరైనది కాదని విమర్శించారు. డిమాండ్ ఆధారంగా ఉపాధి కోరిన ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. వివిజి రాంజి పథకంలో ఫోటో క్యాప్చర్లో తీవ్ర సమస్యలు తలెత్తుతున్నాయని కాబట్టి సాంకేతిక సమస్యలను పరిష్కరించడానికి అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యటనలు జరిపి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.జూన్ 5 న గద్వాల లో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలకు కూలీలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అంజి, కూలీలు వెంకటేష్,రాధమ్మ, జమ్మన్న తదితరులు కూలీలు పాల్గొన్నారు.



# కమర్షియల్ గ్యాస్ షాక్

## అమల్లోకి వచ్చిన కొత్త ధరలు - 19 కేజీల కమర్షియల్ సిలిండర్‌పై భారీ పెంపు

**ఢిల్లీలో రూ.42, కోల్‌కతాలో రూ.53.50 పెరుగుదల - హైదరాబాద్‌లో సిలిండర్ ధర రూ.3,357కు చేరిక**

**హోటళ్లు, రెస్టారెంట్లు, వ్యాపార వర్గాలపై అదనపు భారం - 5 కేజీల ఫ్రీ ట్రేడ్ ఎల్‌పీజీ ధరలూ పెంపు**

**గృహ వినియోగ ఎల్‌పీజీ ధరల్లో మాత్రం మార్పులేదు**



హైదరాబాద్, జూన్ 1 :

దేశవ్యాప్తంగా మరోసారి ధరల భారం ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. ఇప్పటికే పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఎల్పీజీ గ్యాస్ కంపెనీలు మరో షాక్ ఇచ్చాయి. 19 కేజీల వాణిజ్య (కమర్షియల్) ఎల్పీజీ సిలిండర్ల ధరలను భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకోగా, సవరించిన ధరలు అమల్లోకి వచ్చాయి. దీంతో హోటళ్లు, రెస్టారెంట్లు, చిన్న వ్యాపార సంస్థలు, ఆహార తయారీ రంగాలపై అదనపు భారం పడనుంది. దేశ రాజధాని ఢిల్లీలో 19 కేజీల కమర్షియల్ సిలిండర్ ధరపై రూ.42 పెంచారు. దీంతో అక్కడ ఒక్క సిలిండర్ ధర రూ.3,113.50కు చేరుకుంది. అదే సమయంలో 5 కేజీల ఫ్రీ ట్రేడ్ ఎల్‌పీజీ (ఎఫ్‌టీఎల్) సిలిండర్ ధరను కూడా రూ.11 పెంచడంతో దాని ధర రూ.821.50గా నిర్ణయించారు. ధరల పెంపు ప్రభావం ఇతర ప్రధాన నగరాలపైనా స్పష్టంగా కనిపిస్తోంది. కోల్‌కతాలో కమర్షియల్ సిలిండర్ ధర రూ.53.50 పెరిగి రూ.3,255.50కు చేరుకుంది. హైదరాబాద్‌లోనూ తాజా పెంపుతో 19 కేజీల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ.3,357కు చేరడంతో వ్యాపార వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రత్యేకించి హోటల్ రంగం ఇప్పటికే పెరుగుతున్న ముడిసరుకు ధరలు, విద్యుత్ చార్జీలు, కార్మిక వ్యయాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో గ్యాస్ ధరల పెంపు మరింత భారంగా మారనుంది. ఈ ప్రభావంతో భోజనాలు, టిఫిన్లు, ఇతర ఆహార పదార్థాల ధరలు పెరిగే అవకాశముందని వ్యాపారవర్గాలు పేర్కొంటున్నాయి. అయితే గృహ వినియోగదారులకు కొంత ఊరట లభించింది. దేశీయ అవసరాల కోసం వినియోగించే 14.2 కేజీల డొమెస్టిక్ ఎల్పీజీ సిలిండర్ల ధరల్లో ఎలాంటి మార్పులు చేయలేదు. దీంతో సాధారణ కుటుంబాలపై తక్షణ ప్రభావం ఉండదని అధికారులు చెబుతున్నారు.

అయినప్పటికీ కమర్షియల్ గ్యాస్ ధరల పెంపు కారణంగా హోటళ్లు, రెస్టారెంట్లు, క్యాటరింగ్ సంస్థలు తమ సేవల ధరలను పెంచే అవకాశముండటంతో పరోక్షంగా వినియోగదారులపై అదనపు భారం పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. పెరుగుతున్న ఇంధన, గ్యాస్ ధరలు ద్రవ్యోల్బణ ఒత్తిడిని మరింత పెంచే అవకాశముందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలి



**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

పెద్దపల్లి,జూన్ 01:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

గోదావరి పుష్కరాలు-2027 నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన అభివృద్ధి,మౌలిక వసతుల పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లో గోదావరి పుష్కరాలు-2027 ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష సమావేశం నిర్వహించారు. పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన పనులపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కార్యాచరణ ప్రణాళికను వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ గోదావరి పుష్కరాల ఏర్పాట్ల కోసం ఎండోమెంట్స్ శాఖ నిధులు విడుదల చేసిన నేపథ్యంలో ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాల్సిన పనులను గుర్తించి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఆర్ అండ్ బీ శాఖకు కొంత నిధులు కేటాయించినందున అవసరమైన పనులను గుర్తించి, వాటి అంచనాలు,ప్రతిపాదనలను రూపొందించి సంబంధిత ఆమోదాల కోసం వీలైనంత త్వరగా సమర్పించాలని సూచించారు.పుష్కరాల సందర్భంగా భక్తులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని, రహదారులు,ఘాట్లు,తాగునీటి సదుపాయం,పారిశుద్ధ్యం తదితర అంశాలకు సంబంధించిన పనులను ముందస్తుగా పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి గోదావరి పుష్కరాలను విజయవంతం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ ఈఈ భావ్ సింగ్,ఎండోమెంట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ సుప్రియ,ఇరిగేషన్ శాఖ అధికారులు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సర్పంచుల బిల్లుల కోసం పోరు

**- సీఎం కార్యాలయం ముట్టడికి వెళ్తున్న బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్**

జూలపల్లి:01జూన్(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

గ్రామాల్లో మాజీ సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి కార్యాలయం కార్యక్రమానికి పిలుపునిచ్చారు.ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమానికి బయలుదేరుతున్న జూలపల్లి మండలానికి చెందిన బీజేపీ నాయకులను,కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా నాయకులు కుసుకుంట్ల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ సర్పంచులు చేసిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.గ్రామాల్లో అప్పులు తెచ్చి మరీ నిధులు ఖర్చు చేసి అభివృద్ధి చేసిన సర్పంచుల పట్ల ప్రభుత్వం ఇలాంటి నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించడం సరికాదన్నారు. తమ హక్కుల సాధన కోసం శాంతియుతంగా నిరసన తెలపడానికి వెళ్తున్న నాయకులను పోలీసులను




ఉపయోగించి అక్రమంగా అరెస్టు చేయించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కంకణాల జ్యోతి బసు,ఇర్ల మల్లేశంలతో పాటు జూలపల్లి మండలానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## డంపింగ్ యార్డ్ వ్యతిరేకిస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కి వినతిపత్రం అందజేత

**- షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్. వంకాయల నారాయణ రెడ్డి**

**- పచ్చని పంట పొలాల్లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు అవసరమా..?**

**- వ్యర్థలతో ప్రజలను రోగాలపాలు చేద్దామా..?**

**- పాల్గొన్న డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షులు ఎమ్మె సత్యనారాయణ**

షాద్నగర్ జూన్ 01 (ప్రజా కలం):ప్రతినిధి

సిద్దపురులోని పచ్చని పంట పొలాల్లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసి రైతుల ప్రాణాలు తీయొద్దని షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ ను వ్యతిరేకిస్తూ (బిఆర్ఎస్) సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షులు ఎమ్మె సత్యనారాయణ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ... కాలుష్య పరిశ్రమలతో కొత్తూరు ప్రాంతం ఎంతో నష్టపోయిందని అన్నారు. గత ప్రభుత్వం ఐటి పరిశ్రమల ఏర్పాటుకు భూసేకరణ చేస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ కేటాయించడం ఏమాత్రం సబబు కాదన్నారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు భారీ ర్యాలీగా జిల్లా కలెక్టరేట్ కు బయలుదేరి కలెక్టర్ నారాయణ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు వంకాయల నారాయణరెడ్డి మాజీ జెడ్పిటిసి ఎంపి శ్రీలత సత్యనారాయణ, రాజ్యలక్ష్మి, మాణిక్ రెడ్డి, గోపాల్ నాయక్, సున్నాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి పుత్రిక కు లక్ష్మీ కటాక్షం కరువు

**- బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన రాఘవపేట విద్యార్థిని**

**- ఆర్థిక ఇబ్బందులతో ఉన్నత విద్యకు ఆటంకం**

**- ప్రతిభకు అడ్డుగా పేదరికం**

మల్లాపూర్, జూన్ 01 (ప్రజా కలం ప్రతినిధి):

మల్లాపూర్ మండలం రాఘవపేట గ్రామానికి చెందిన ఓర్సు రేణుక ఇటీవల వెలువడిన బాసర ట్రిపుల్ (అర్జేయుకేటి) ప్రవేశ ఫలితాల్లో సీటు సాధించి తన ప్రతిభను చాటుకుంది. అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితి అత్యంత దయనీయంగా ఉండటంతో ఆమె ఉన్నత విద్యాభ్యాసం కొనసాగించడం ప్రశ్నార్థకంగా మారింది. రేణుక తల్లిదండ్రులు ముత్తవ్వ, రాములు గేదెలను మేపుతూ వచ్చే స్వల్ప ఆదాయంతో కుటుంబాన్ని పోషిస్తున్నారు. తినడానికి సరిపడా ఆహారం, ఉండటానికి సొంత ఇల్లు కూడా లేని పరిస్థితిలో జీవనం సాగిస్తున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినప్పటికీ, ఇల్లు నిర్మించుకునేందుకు స్థలం లేకపోవడం, ప్రారంభ ఖర్చులు భరించే ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఆ అవకాశం కూడా అందని ద్రాక్షగానే మిగిలింది.ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ రేణుక కష్టపడి చదివి బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించడం అభినందనీయం. అయితే అడ్మిషన్, ప్రయాణం, హాస్టల్ మరియు ఇతర విద్యా అవసరాలకు కావాల్సిన ఖర్చులు కూడా భరించలేని స్థితిలో కుటుంబం ఉంది.దీంతో దాతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రేణుక ఉన్నత విద్యాభ్యాసానికి అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు. పేదరికం ప్రతిభకు అడ్డుకాకుండా సమాజంలోని దాతలు ముందుకు వచ్చి ఈ సరస్వతి పుత్రిక భవిష్యత్తుకు అండగా నిలవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నరేందర్ రెడ్డి తల శరీరంపై కత్తిపోట్లు తీవ్ర గాయాలు హస్పత్రికి తరలింపు

**- భార్య ఫిర్యాదు మేరకు రాజశేఖర్, నరేష్ ల పై కేసు నమోదు చేసిన ఎస్ఐ**



ధర్మారం, జూన్ 01 : ( ప్రజా కలం ప్రతినిధి )

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రం లో పోలీస్ స్టేషన్ ఎదురుగా జిరాక్స్ సెంటర్ నడుపుతున్న నిర్వాహకుడు నలిమెల నరేందర్ రెడ్డి పై కత్తితో దాడి సోమవారం రోజున సాయంత్రం అందాద 4:30 గంటల ప్రాంతం లో పెద్దపల్లి కి చెందిన మన్నే రాజశేఖర్, బొజ్జ నరేష్ అను వారు ఇద్దరు కలసి ఒక పథకం ప్రకారంగా ధర్మారం కి చెందిన నలిమెల నరేందర్ రెడ్డి అను వ్యక్తి పై అనుమానం పెంచుకుని అతడి ని చంపాలనే ఉద్దేశ్యం తో రాజశేఖర్ ఒక కత్తి తో నరేందర్ రెడ్డి పై దాడి చేయగా అతడికి తలపై, ముక్కు పైన తీవ్ర రక్త గాయాలు అయినా వెంటనే హసుపత్రికి తరలించారు, తీవ్ర గాయాలు అయినాయాని నరేందర్ రెడ్డి భార్య అయినా లావణ్య పిర్యాదు మేరకు రాజశేఖర్, నరేష్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ధర్మారం ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## అప్పులు చేసి ఊరు బాగు చేస్తే అరెస్టులా?

**రంగారెడ్డి జిల్లా సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షులు జిల్లెల వెంకట్ రెడ్డి**

**పెండింగ్ బిల్లుల కోసం నిలదీసిన మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్**

నందిగామ, జూన్ 01 (ప్రజా కలం):ప్రతినిధి

గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్న మాజీ సర్పంచ్‌ల గొంతును ప్రభుత్వం పోలీసులతో నొక్కేపిస్తుందని రంగారెడ్డి జిల్లా సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు జిల్లెల వెంకట్ రెడ్డి మండిపడ్డారు. సోమవారం ఉదయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసాన్ని ముట్టడించేందుకు సిద్ధమైన మాజీ సర్పంచ్‌లను నందిగామ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అభివృద్ధి పనుల పేరుతో లక్షలాది రూపాయలు అప్పులు చేసిన సర్పంచ్‌లు, నేడు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఇబ్బందులు పడుతున్నారని, మూడు సంవత్సరాలు గడుస్తున్నా బిల్లులు చెల్లించకపోవడం ప్రభుత్వం వైఫల్యానికి నిదర్శనమని ఆరోపించారు. తమ హక్కుల కోసం నిరసన తెలపడం నేరమా? అని ఆయన పోలీసులను ప్రశ్నించారు.

అరెస్టుల ద్వారా ఉద్యమాన్ని ఆపలేరని, ప్రభుత్వ మొండి వైఖరిని విడనాడి వెంటనే నిధులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మాజీ సర్పంచ్‌లను ఏకం చేసి పోరాటాన్ని ఉధృతం చేస్తామని, ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని వెంకట్ రెడ్డి హెచ్చరించారు.

పోలీసులు అరెస్టు చేసిన వారిలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ విట్టల్, మాజీ సర్పంచ్‌లు గోవింద్, అశోక్, జట్ట కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమ్ము వెంకటయ్య, రాజు, రాంబాబు, రాములు, నర్సింహా, చందు తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు కూటమి ప్రభుత్వం చేయూత

**- సికిల్ సెల్ బాధితునికి రూ.10 వేల ఫించన్ అందజేత**

**- వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు చేతుల మీదుగా**

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక , జూన్ 01:: దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు కూటమి ప్రభుత్వం ఆర్థికంగా చేయూత అందిస్తుందని ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు పేర్కొన్నారు. సికిల్ సెల్ ఎనిమియా వ్యాధితో భాధపడుతున్న గౌరిదేవిపేట గ్రామానికి చెందిన దారా సూరిబాబుకు వైద్య సహాయం ఆర్థికంగా పెనుభారంగా



మారడంతో కూటమి ప్రభుత్వం దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా ఫించన్ మంజూరు కాగా సోమవారం వ్యాధిగ్రస్తునికి రూ.10 వేలు ఫించన్ ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు కూటమి ప్రభుత్వం ఆర్థికంగా బాసటగా నిలుస్తుందని అన్నారు. పేదల పక్షపాతి , మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని , రాష్ట్రంలో సంక్షేమం , అభివృద్ధి రెండు కళ్ళుగా పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది , స్థానికులు , తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు వరం

## -ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన సీనియర్ జర్నలిస్ట్

నిర్మల్, జూన్ 01 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి): నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని పార్డి(బి) గ్రామంలో సీనియర్ జర్నలిస్ట్ షేక్ గఫూరోద్ధీన్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై, రిబ్బన్ కట్ చేసి ఇంటిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మడి ప్రవీణ్, మాజీ సర్పంచ్ కె. రాజన్న, గ్రామ పంచాయతీ కార్యదర్శి భూమేష్, ఆత్మ డైరెక్టర్ పి. నరేందర్, మరియు జ్యోతిర్మాయి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నూతన గృహంలోకి అడుగుపెట్టిన గఫూరోద్ధీన్ కుటుంబ సభ్యులకు వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వారు ధన్యవాదాలు తెలిపారు.



**అతిథులకు సన్మానం...** ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ షేక్ గఫూరోద్ధీన్ మాట్లాడుతూ.. పేద ప్రజల సొంతింటి కలని నిజం చేస్తున్న ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎందరో పేద కుటుంబాలకు ఆసరాగా నిలుస్తోందని కొనియాడారు. అనంతరం తమ గృహప్రవేశ వేడుకకు విచ్చేసిన ప్రజాప్రతినిధులను, పంచాయతీ కార్యదర్శిని ఆయన శాలువాలతో సన్మానించారు. ఈ వేడుకలో వార్డు సభ్యులు సాయినాథ్‌తో పాటు గ్రామ ప్రముఖులు, బంధుమిత్రులు పాల్గొనడం జరిగింది.

# హిప్నెల్లి గ్రామ పంచాయతీ నూతన కార్యదర్శిగా అజీజ్ బాధ్యతల స్వీకరణ




తానూర్, జూన్ 01(ప్రజా కలం):
మండలంలోని హిప్నెల్లి గ్రామ పంచాయతీ నూతన కార్యదర్శిగా అజీజ్ బాధ్యతలు స్వీకరించారు, గత ఏడేళ్లుగా హిప్నెల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా సేవలందించి, బదిలీపై వెళ్తున్న దత్త రెడ్డిని సర్పంచ్ గంగా సాగర్ - శివరాం ఘనంగా సన్మానించారు, అదేవిధంగా, కొత్తగా బాధ్యతలు చేపట్టిన నూతన కార్యదర్శి అజీజ్‌ను కూడా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు రాజీవ్ పటేల్, దత్తు నాయకుడు, లక్ష్మణ్, అంబదాస్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# డాక్టర్ రమేష్ కు ఘనంగా సన్మానం

గద్వాల ప్రతినిధి జూన్ 1 (ప్రజా కలం న్యూస్) వెటర్నరీ డాక్టర్ యు.ఆర్..రమేష్ కి సోమవారం జిల్లా కేంద్రంలోని వెటర్నరీ కార్యాలయ ఆవరణలో వీడ్కోలు సమావేశం లో ప్రజా సంఘాల నాయకులు, సిబ్బంది, మిత్రులు ఘనంగా సన్మానించారు.సాదారణ బదిలీల్లో బాగంగా మహబూబ్ నగర్ కు బదిలీపై వెళుతున్న అనే వెటర్నరీ అడిషనల్ డైరెక్టర్ డాక్టరు యు . ఆర్.రమేష్ కు వివిధ ప్రజా సంఘాలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ డాక్టర్ రమేశ్ సేవలు వెటర్నరీ రంగములో చీర స్త్రాయిగా నిలిచిపోతారని, డాక్టర్ రమేశ్ వృత్తి పరంగానే కాకుండా ఎంతో మంది కి సహాయ సహకారాలు అందించిన వ్యక్తి గా కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు డాక్టర్ రమేష్ ను శాలువా పూల బోకెలతో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శివానంద స్వామి, సీనియర్ పాత్రికేయులు పెద్ద ఇస్మాయిల్, ప్రజా ఫ్రంట్ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కోశాధికారి శంకర ప్రభాకర్, పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎండి సుభాన్, టీచర్ షబ్బీర్, రైతాంగ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోపాల్, వెటర్నరీ డాక్టర్లు మీ వరలక్ష్మి, బి. అర్పిత, సూపర్డెంట్ సూపర్డెంట్ ఆయుభ్, జేబీవోలు ఉమాదేవి, రంగు మాధవి లత, జూనియర్ అసిస్టెంట్లు రళ్ల భీమయ్య, రామచంద్రారెడ్డి, సందీప్, వెటర్నరీ వెటర్నరీ అసిస్టెంట్లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పుష్కరాలకు సంబంధించి నిర్మాణ, మరమ్మత్తుల పనులు చేపట్టాలి:




నిర్మల్ జూన్ 01 ప్రజా కలం జిల్లా ప్రతినిధి
రానున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి, అవసరమైన నిర్మాణ పనులు, మరమ్మత్తుల పనులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గోదావరి పుష్కరాల కు సంబంధించి వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే నిర్మాణ పనులపై అధికారులతో సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. పుష్కర ఘాట్లు, రహదారులు, త్రాగునీటి ట్యాంకులు, లైటింగ్ కొరకు అవసరమైన నిర్మాణాలు, మరమ్మతుల పనులు చేపట్టాలని పేర్కొన్నారు. పనులన్నీ నాణ్యవంతంగా ఉండాలని తెలిపారు. భక్తుల రద్దీకి అనుగుణంగా నిర్మాణాలు ఉండాలన్నారు. ఈ సమావేశంలో వివిధ విభాగాల ఇంజనీరింగ్ అధికారులు, ఈఈ ఆర్డబ్ల్యుఎస్ సందీప్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

## - హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే



గద్వాల ప్రతినిధి జూ 1 (ప్రజా కలం న్యూస్)
జూరాల ప్రాజెక్టు, గుడ్డేందొడ్డి రిజర్వాయర్, తదితర పరిశీలించడానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనెల 4న సీఎం రేవంత్ రెడ్డి ధరూరు మండలంలోని జూరాల ప్రాజెక్టు, గుడ్డేందొడ్డి రిజర్వాయర్, తదితర పరిశీలించడానికి జిల్లాలో పర్యటిస్తున్న నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, వనపర్తి ఎస్పీ సునీత రెడ్డితో కలిసి ప్రాజెక్టు తదితర పరిసర ప్రాంతాల్లో హెలిపాడ్ నిర్మాణం, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. జూరాల ప్రాజెక్టు సమీపంలోని రేవులపల్లి గ్రామం జెన్కో క్వార్టర్స్ లో, రామాలయం పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో, తదితర ప్రాంతాల్లో హెలిపాడ్ ఏర్పాటు చేసేందుకు చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెలిపాడ్ నుంచి ఆయా ప్రాజెక్టను సందర్శించే దారిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీస్ బందోబస్తు నియమించాలన్నారు. రెండు రోజులే సమయం ఉండడంతో సీఎం పర్యటించే కాన్వాయ్ రహదారులను మరమ్మత్తు చేయించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు ఉంటే సరి చేయించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. అవసరమైన చోట బారికేడ్లతో పాటు ఇతర ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఈ పర్యటనలో గద్వాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, అదనపు కలెక్టర్ మధుమోహన్, ఆర్డీవో శ్రీనివాసరావు, డిఎస్పి మొగిలయ్య, ఇరిగేషన్ ఈ సంజీవ్ ప్రసాద్, ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు, తదితరులున్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## డ్రగ్స్ రహిత జిల్లాకు కృషి చేయాలి - జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల ప్రతినిధి జూన్ 1 (ప్రజా కలం న్యూస్)
పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్లాస్టిక్ నిషేధానికి చిత్తశుద్ధితో పనిచేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా నిర్వహిస్తున్న పర్యావరణ వారోత్సవాలను పురస్కరించుకొని అటవీశాఖ ఆధ్వర్యంలో సోమవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సింగిల్ యూజు ప్లాస్టిక్ కవర్లను ప్రభుత్వం నిషేధించిన నేపథ్యంలో ఈ కవర్లను వినియోగించకుండా పౌరులందరూ సహకరించాలన్నారు. ఈనెల ఐదున ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మున్సిపాలిటీలలో, గ్రామపంచాయతీలలో ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలువురు జిల్లా అధికారులతో కలిసి ప్లాస్టిక్ నిషేధంపై ముద్రించిన గోడపత్రికలను విడుదల చేశారు.మే 31న వరల్డ్ నో టొబాకో డే పురస్కరించుకొని వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రసంగించారు. జిల్లాలో డ్రగ్స్ నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, డ్రగ్స్ రహిత జిల్లాకు కృషి చేయాలన్నారు. పొగాకు ఉత్పత్తులను తీసుకోవడం వలన కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన అవసరమన్నారు. ఈ సందర్భంగా డ్రగ్ ఫ్రీ ఇండియా పేరుతో ముద్రించిన గోడ పత్రికలను కలెక్టర్ జిల్లా అధికారులతో కలిసి విడుదల చేశారు. అనంతరం పొగాకు ఉత్పత్తులు తీసుకోకుండా ఉండాలనే ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, డిఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి, అటవీ శాఖ రేంజ్ అధికారి పర్విజ్ అహ్మద్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ఉత్తమ సామాజిక సేవ జాతీయ అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు జన్మదిన వేడుకలు



పాలేరు జూన్ 01( ప్రజా కలం న్యూస్) నేలకొండపల్లి మండలం పరిధిలోని సోమవారం పైనంపల్లి గ్రామానికి చెందిన ఉత్తమ సామాజిక సేవ జాతీయ అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు జన్మదిన వేడుకలు ది రిహాబిలిటేషన్ గౌతమ బుద్ధ సొసైటీ ఫౌండర్ అండ్ చైర్మన్ కట్టెకోల వెంకటేశ్వరరావు గౌడ్ నేలకొండపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించి ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా అయన చేసిన సేవలు గుర్తు చేసారు. కరోనా సమయంలో అనేకమంది పేద వృద్ధులకు దుప్పట్ల పంపిణీ, పేదలకు కూరగాయలు బియ్యం పంపిణీ, విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పెన్సిల్లు పంపిణీ మొదలగునవి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు ఆనందరావు మాదిగ, పయనంపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు కుక్కల సుధాకర్ మాదిగ, కవి సామ్రాట్ చిలకబత్తిని వీరబాబు, జూనియర్ ఘంటసాల తేజావత్ రాజు నాయక్, రక్షణ సేవ ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ సిద్దెల విజయ్ దళపతి, బిజెపి అధికార ప్రతినిధి సూరేపల్లి జ్ఞానరత్నం తదితరులు పాల్గొన్నారు.

# గైగోల్లపల్లి గ్రామంలో వ్యవసాయ అవగాహన శిబిరం, పంట అవశేషాల నిర్వహణ, నిషేధిత హెచ్‌టీపి పత్తి వ్యతిరేకంగా రైతుల ప్రతిజ్ఞ.

పాలేరు జూన్ 01( ప్రజా కలం న్యూస్)
కూసుమంచి మండలం పరిధిలోని సోమవారం గైగోల్లపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి ఆధ్వర్యంలో ప్రధాన అంశాలపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. పంట అవశేషాలను తగలబెట్టి కలిగే అనర్థాలు, అవి భూమిలో ఎలా కలియదని జాగ్రత్తలు తీసుకోవాల్సిన పద్ధతులు రైతులకు వివరించబడ్డాయి.
కార్యక్రమంలో నిషిద్ధ హెచ్‌టీపి పత్తి సాగు గురించి నిర్థక వివరణ ఇచ్చి, విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విచక్షణ రహితంగా ఎరువుల వినియోగం వల్ల కలిగే నష్టాలు, నానో ఎరువుల సదుపయోగాలు మరియు నకిలీ విత్తనాల ప్రమాదాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించబడింది. ఇప్పటికే ఎవరు అపరిచితులు లేదా అనుమతి లేకుండా విత్తనాలను విక్రయిస్తే పక్కనే వ్యవసాయ శాఖకు సమాచారం అందించాలని రామడుగు వాణి రైతులను కోరారు.
కార్యక్రమం చివరకు రైతులు పంట అవశేషాలను ఇకపై తగలబెట్టరని ప్రతిజ్ఞ చేశారు. గ్రామ సర్పంచ్ అనూష సైదులు, వ్యవసాయ విస్తరణ అధికారి అవినాష్, ప్రియాంక, పలు రైతులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత

## జూన్ 1 నుంచి 12 వరకు పర్యావరణ సంరక్షణపై ప్రత్యేక కార్యక్రమాలు - ప్లాస్టిక్ వినియోగం తగ్గించి, నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

## పులిగుండాల ఎకో టూరిజం, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వాడకం నివారణ పోస్టర్ లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఖమ్మం, జూన్-01( ప్రజా కలం న్యూస్)
పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యతగా భావించి ప్రకృతి సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్,అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డితో కలిసి పులిగుండల ఎకో టూరిజం ప్రాజెక్టు, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వాడకం నివారణ పోస్టర్ లను జిల్లా కలెక్టర్ దివాకర టిఎన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జూన్ 1 నుంచి జూన్ 12 వరకు పర్యావరణ సంరక్షణ అంశంపై జిల్లా వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించేందుకు కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలిపారు. పర్యావరణాన్ని కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ, ప్రకృతిని సంరక్షిస్తేనే భవిష్యత్ తరాలకు మెరుగైన జీవన వాతావరణాన్ని అందించగలమన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించుకోవాలని, పూర్తి స్థాయిలో నిరోధించేందుకు అందరూ సహకరించాలని సూచించారు. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని తెలిపారు. మొక్కలను కాపాడితేనే భవిష్యత్ తరాల జీవనం మెరుగ్గా ఉంటుందని, నేడు పర్యావరణ పరిరక్షణలో నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు మనల్ని క్షమించరని అన్నారు. జిల్లాలో పచ్చదనాన్ని పెంపొందించే దిశగా విస్తృతంగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. ఈ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి కార్యాలయ సిబ్బంది, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**దీర్ఘకాల ప్రభుత్వ సేవల అనంతరం ఘన వీడ్కోలు : జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

సోమవారం కలెక్టరేట్ లో మే 31, 2026 నాటికి పదవి విరమణ పొందిన 11 మంది ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఉద్యోగుల సేవలను కొనియాడారు. గిరిజన సంక్షేమ శాఖలో హెడ్మాస్టర్ గా పనిచేసిన అజ్మీర రాములు, దీటీ శ్రీనివాస్, సోషల్ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేసిన శ్యామ్ సుందర్ రావు, కామాటి బోడ బాసు, రెవెన్యూ శాఖలో నాయబ్ తహసిల్దార్ గా పని చేసిన సయ్యద్ రెహ్మాన్, పశుసంవర్ధక శాఖ పరిధిలో లైవ్ స్టాక్ అధికారిగా పని చేసిన ఎన్.రాంబాబు, సత్తుపల్లి ఏరియా ఆసుపత్రిలో ఎంఎన్ఓ గా పని చేసిన రామ చంద్రరావు, పంచాయతీ శాఖలోని పంచాయతీ కార్యదర్శి ఎం.వెంకటరమణ, సర్వే ల్యాండ్ రికార్డ్స్ లో కార్యాలయ సపోర్టుగా పనిచేసిన ఫాతిమా, సెరికల్చర్ విభాగంలో డిప్యూటీ డైరెక్టర్ గా పని చేసిన ముత్యాలు అసిస్టెంట్ డైరెక్టర్ గా పని చేసిన రేణు శర్మ పదవి విరమణ వేడుకలు బాగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, 30 నుంచి 35 సంవత్సరాల పాటు ప్రభుత్వ సేవలు నిర్విరామంగా అందించి నేడు పదవి విరమణ పొందుతున్న అధికారులకు , సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పదవీ విరమణ తర్వాత వారు జీవితం ప్రశాంతంగా, ఆరోగ్యవంతంగా జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం పదవి విరమణ పొందిన ఉద్యోగులను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పదవి విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

**ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి**

ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎన్ జిల్లా అధికారులను ఆదేశించారు. లికలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారంనిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. కామేపల్లి మండలం సాతాని గూడెం గ్రామానికి చెందిన కన్నేటీ రంగయ్య ముచ్చర్ల రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 255, 262లో ఆరు ఎకరాల 20 గుంటలు వ్యవసాయ సాగు భూమి ఉందని, ఈ పొలంలోకి వెళ్ళుటకు దారి చూపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు గ్రామానికి చెందిన ఎం.వెన్నెల తనకు తల్లి తండ్రులు లేరని, 10వ తరగతి ఉత్తీర్ణత 493 మార్కులతో సాధించడం జరిగిందని, తనకు ఎం.పి.హెచ్.డబ్ల్యూ లో సీట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్.సి.ఓ బీసీ సంక్షేమ శాఖకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన కె.వెంకటేశ్వర్లు భవన నిర్మాణ కార్మికులకు అందించే ప్రసూతి ఆర్థిక సహాయం తనకు అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, లేబర్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కారుమంచి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.






## జెడ్పీ సీఈవోగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు.



నిర్మల్ జూన్ 01 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, సోమవారం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పి సీఈవోగా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు పలువురు కార్యాలయ ఉద్యోగులు శాలువాలతో సన్మానించి, పూల మొక్కలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ డి. శంకర్, సూపరింటెండెంట్ ఆర్. పోశెట్టి, సీనియర్ అసిస్టెంట్ షాహిద్ అహ్మద్, కార్యాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## సీసీ నాగరాజుపై కలెక్టర్‌కు విఓఏల ఫిర్యాదు

మల్హర్, జూన్ 01 ప్రజాకలం ప్రతినిధి

మహిళా సిబ్బందిపై వేధింపులకు దిగుతున్న క్లస్టర్ సీసీ సిహెచ్ . నాగరాజుపై కఠిన చర్యలు తీసుకోవాలని మల్హర్ రావు మండల విఓఏ ల యూనియన్ సభ్యులు సోమవారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణి లో బాగంగా ఫిర్యాదు చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల కోసం మే 18 నుండి సమ్మె చేస్తుండగా, మే 31 ఆదివారం రోజు కొండంపేట విఓఏ అక్కల ప్రమీలకు సీసీ నాగరాజు వరుసగా ఫోన్లు చేసి తీవ్ర అభ్యంతరకరంగా మాట్లాడారన్నారు. సమ్మె ముగిశాక మీ సంగతి చూస్తానంటూ ఆయన బెదిరింపులకు పాల్పడినట్లు బాధితురాలు అక్కల ప్రమీల కన్నీటి పర్యంతమవుతూ ఆవేదన వ్యక్తం చేశారు. క్లస్టర్ పరిధిలోని మిగతా మహిళా విఓఏల పట్ల కూడా నాగరాజు ఎప్పుడు ఇలాగే దురుసుగా ప్రవర్తిస్తూ వేధింపులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో తాడిచర్ల క్లస్టర్‌లోనూ విఓఏ పద్మను ఇలాగే వేధించడంతో ఇతనిని జిల్లాకు బదిలీ చేసినా ప్రవర్తన మారలేదని మండిపడ్డారు. మహిళలపై దౌర్జన్యానికి దిగుతున్న సీసీ నాగరాజును వెంటనే విధుల నుండి సస్పెండ్ చేయాలని వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు.

## అన్నారం షరీఫ్ దర్గా టెండర్ స్థానికులకే ఇవ్వాలి

### -ఎమ్మెల్యేకు అఖిలపక్ష నేతల వినతి

( వరంగల్/ పర్వతగిరి) జూన్ 01, ప్రజాకలం ప్రతినిధి.

అన్నారం షరీఫ్ దర్గా టెండర్‌ను గ్రామస్తులకే అప్పగించాలని కోరుతూ గ్రామానికి చెందిన అఖిలపక్ష నాయకులు సోమవారం స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజును కలిశారు. ఇతర జిల్లాలకు చెందిన వ్యక్తులు టెండర్ దక్కించుకుని అధిక వసూళ్లతో భక్తులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, స్థానికులకు టెండర్ ఇస్తే అక్రమ వసూళ్లు అరికట్టడంతో పాటు భక్తుల సంఖ్య కూడా పెరుగుతుందని వివరించారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ వక్ఫ్ బోర్డుతో చర్చించి స్థానికులకే టెండర్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేందర్‌తో ఇతర నాయకులు సారంగపాణి, రమేష్, సంతోష్ కుమార్, రాపోలు రవి, వినయ్, రాజబాబు, అఖిల్, మధు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్

### - బీఆర్ఎస్ సర్పంచ్, మాజీ సర్పంచులు ముందస్తు అరెస్ట్



( వరంగల్/ పర్వతగిరి) జూన్ 01, ప్రజాకలం ప్రతినిధి.

వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలంలో పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర మాజీ సర్పంచుల జేఏసీ పిలుపు మేరకు సోమవారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం ముట్టడికి వెళ్లనున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులు సోమవారం ఉదయం ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన ప్రస్తుత సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్, వడ్లకొండ గ్రామ మాజీ సర్పంచ్, మాజీ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు అమడగాని రాజు యాదవ్, మాల్య తండా మాజీ సర్పంచ్ బోడ ఈర్య నాయక్, హట్య తండ మాజీ ఉప సర్పంచ్ తిరుపతిలను వారి నివాసాల వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

అరెస్టు అనంతరం వారు మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న సర్పంచుల బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టులతో ఉద్యమాలను అణచివేయలేరని, ప్రభుత్వం బిల్లులను వెంటనే విడుదల చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి పనుల కోసం చేసిన ఖర్చులకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో సర్పంచులు, వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులను విడుదల చేసి తమ కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## కొయ్యూరు లో ఉపాధి పనులు ప్రారంభించిన సర్పంచ్ కొండ రాజమ్మ

మల్హర్, జూన్ 01 ప్రజాకలం ప్రతినిధి...



మండల పరిధిలోని కొయ్యూరు గ్రామంలోని చెరువులో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను కొయ్యురు సర్పంచ్, మల్హర్ రావు మండల మహిళా అధ్యక్షురాలు కొండా రాజమ్మ సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కూలీల ఆరోగ్యం కొరకు ఆశా కార్యకర్త వసుమతి ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల జనరల్ సెక్రటరీ రజిత, యూత్ ఉపాధ్యక్షుడు అశోక్, వార్డు సభ్యులు లక్ష్మి, మధుసూదన్, మాజీ వార్డు సభ్యుడు లక్ష్మీనారాయణ, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు పద్మ, ముఖ్య నాయకులు కిషోర్, పలువురు కార్యకర్తలు, ఉపాధి హామీ కూలీలు, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తాడిచర్లలో మళ్లీ మొదలైన ఇసుక దందా

### - అధికార పార్టీ అండతో యథేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా



మల్హర్, జూన్ 1 ప్రజాకలం ప్రతినిధి...

మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. తాడిచర్ల గ్రామానికి చెందిన ఓ చోటా మోటా అధికార పార్టీ నాయకుడు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఆసరాగా చేసుకొని ఇసుక దందాను మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిస్తున్నాడు. ఇటీవల వార్డు నంబర్‌గా పోటీ చేసి ఓడిపోయిన సదరు నాయకుడు.. ఎలక్షన్‌లో పెట్టిన పెట్టుబడిని రాబట్టుకోవాలనే దురాశతో ఏకంగా ఒక ట్రాక్టర్ కొనుగోలు చేసి అక్రమ ఇసుక రవాణా ద్వారా లక్షలు గడిస్తున్నాడు.

**తన వద్ద ఇసుక కొంటేనే ఇందిరమ్మ బిల్లులు అంటు బెదిరింపులు...**సదరు నాయకుని వద్ద ఇసుక కొనుగోలు చేస్తేనే 'ఇందిరమ్మ ఇళ్ల' బిల్లులు వస్తాయని, లేకపోతే బిల్లులు ఆపుతానంటూ లబ్ధిదారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా, ఒక మండల స్థాయి అధికారితో కుమ్మక్కై ఈ అక్రమ రవాణాకు తెరలేపినట్లు పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. గత వారం క్రితమే కొయ్యూరు పోలీసులు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఐదు ట్రాక్టర్లను సీజ్ చేసి, కేసు నమోదు చేసి మైనింగ్ అధికారులకు అప్పగించారు. ఆ ఐదు ట్రాక్టర్లలో సదరు నాయకుని ట్రాక్టర్ సైతం పట్టుబడినప్పటికీ అతని తీరులో ఏమాత్రం మార్పు రాకపోవడం గమనార్హం.

**డోజర్ యంత్రంతో మానేరు గర్భం ఛిద్రం**

ఆదివారం ఉదయం అధికారులు విధుల్లో ఉండరనే ధీమాతో, లేదా అధికారుల అండదండలతోనే బహిరంగంగా మానేరు వాగులో తన ట్రాక్టర్‌కు బిగించిన డోజర్ యంత్రంతో ఇసుకను తోడుతూ మానేరు గర్భాన్ని ఛిద్రం చేస్తున్నాడు. 'నన్నెవడు ఆపేది' అంటూ అధికారులకే సవాల్ విసురుతున్నాడు. సదరు నాయకుడు ఇంతలా రెచ్చిపోవడానికి అధికార పార్టీకి చెందిన ఒక ముఖ్య నేత ఆశీస్సులు ఉండటవే కారణమని స్థానికులు చర్చించుకుంటున్నారు. "ఎన్నికల్లో పోటీ చేసి ఖర్చు పెట్టిన డబ్బులు నాకు ఎలా రావాలి? ఇసుక దందా చేస్తాం.. మాది అధికార పార్టీ, మమ్మల్ని ఆపేటోడు ఎవడు?" అని సదరు నాయకుడు బహిరంగంగా వ్యాఖ్యానించడం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ట్రాక్టర్‌కు ప్రత్యేకంగా డోజర్ యంత్రాన్ని అమర్చి అడ్డగోలుగా ఇసుక దందా సాగిస్తున్నా సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సదరు నాయకుడు వ్యవహరిస్తున్న తీరు వల్ల తమ పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని సొంత పార్టీ నాయకులే అంతర్గతంగా విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, అధికార పార్టీ అగ్ర నాయకులు స్పందించి ఈ అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేస్తారో లేదో వేచి చూడాలి.

## జేఈఈ అడ్వాన్స్‌డ్-2026 ఫలితాల్లో రెజొనెన్స్ విద్యార్థుల ప్రతిభ

### - ఐఐటి ప్రవేశాల్లో మరోసారి అగ్రగామిగా నిలిచిన రెజోనెన్స్



NANALA NAGACHAITANYA | CH. SAIVARSHITH | B.SAINATH REDDY | R JAYANTH | A.RITHIKA | B.HARSHA VARDHINI

హనుమకొండ జూన్ 1 ప్రజా కలం ప్రతినిధి

దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన జేఈఈ అడ్వాన్స్‌డ్-2026 పరీక్షలో రెజొనెన్స్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సంస్థను మరోసారి జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపారు. ఈ సంవత్సరం రెజొనెన్స్ విద్యార్థి నానాల నాగచైతన్య (266189034 AIR-2 సాధించి రెజొనెన్స్ వరంగల్ చరిత్రలో

మరో స్వర్ణాధ్యాయాన్ని లిఖించాడు. అదేవిధంగా విద్యార్థులు జిఃచ.సాయి వర్షిత్ (266187109 AIR-47),దీ. సాయినాథ్ రెడ్డి(266189022 AIR-162),R.జయంత్ (266190148 AIR-669), రితిక (266189672 AIR-761),దీ.హర్షవర్ధిని (266190211 AIR-985) దేశవ్యాప్తంగా అత్యుత్తమ ర్యాంకులు సాధించి రెజొనెన్స్ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లారు. ఈ సంవత్సరం సుమారు 65 మంది విద్యార్థులు ఐఐటీలలో ప్రవేశాలు పొందే అవకాశాలు ఉన్నట్లు రెజొనెన్స్ ఛైర్మన్ లెక్కల రాజిరెడ్డి తెలిపారు. దేశంలోని ప్రముఖ ఐఐటిలలో కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్,మెకానికల్ తదితర ప్రతిష్ఠాత్మక బ్రాంచీలలో ప్రవేశాలు పొందే అవకాశాలు వీరికి ఉన్నాయని ఛైర్మన్ అభిప్రాయపడ్డారు. విద్యార్థుల కృషి,తల్లిదండ్రుల విశ్వాసం,అధ్యాపకుల అంకితభావం మరియు రెజొనెన్స్ అందిస్తున్న శాస్త్రీయ బోధనా విధానం ఈ విజయాలకు ప్రధాన కారణాలని సంస్థ యాజమాన్యం పేర్కొంది. ఈ సందర్భంగా విజయాన్ని సాధించిన విద్యార్థులను,వారి తల్లిదండ్రులను మరియు అధ్యాపక బృందాన్ని రెజొనెన్స్ యాజమాన్యం హృదయపూర్వకంగా అభినందించింది." కలలను లక్ష్యాలుగా మార్చి, లక్ష్యాలను విజయాలుగా మలచే విద్యాసంస్థ - రెజొనెన్స్" అనే నినాదాన్ని మరోసారి నిజం చేస్తూ,విద్యా రంగంలో అత్యుత్తమ ఫలితాల పరంపరను ప్రతీ సంవత్సరములాగానే కొనసాగిస్తోందని రాజిరెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో ఛైర్మన్ మాట్లాడుతూ పట్టణ ప్రాంత విద్యార్థులతోపాటు గ్రామీణ

ప్రాంత విద్యార్థులు సాధారణ స్థాయి నుండి వచ్చి రెజొనెన్స్ శిక్షణలో తమను తాము అద్భుతంగా మలుచుకొని జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలల్లో అద్భుత ప్రతిభ చూపడం రెజోనెన్స్కు గర్వకారణం అని తెలిపారు. వారందరి బంగారు భవిష్యత్తు కొరకు రెజోనెన్స్ ఎల్లపుడూ తమవంతు సహకారాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో రెజోనెన్స్ వరంగల్ ఛైర్మన్ లెక్కల రాజిరెడ్డి,డైరెక్టర్స్ లెక్కల మహేందర్ రెడ్డి,మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి,సి.ఈ.ఓ.లెక్కల రమ్యా రాజిరెడ్డి,అకడమిక్ డీన్ బి.యస్. గోపాలరావు మరియు కళాశాలల ప్రిన్సిపల్స్,ఫ్యాకల్టీ,ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### - గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఎంపీడీవో కు వినతి పత్రం



( వరంగల్/ పర్వతగిరి) జూన్ 01 ప్రజాకలం ప్రతినిధి.

మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీఓ శేషాద్రి కి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల అధ్యక్షులు నకరకంటి రామచందర్ మాట్లాడుతూ, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలను రోగాల బారి నుండి కాపాడుతున్నటువంటి పంచాయతీ కార్మికులను అటువంటి పారిశుద్ధ కార్మికులను ఏళ్ల తరబడి పని చేసిన పని భద్రత లేకుండా పోయిందని రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన ప్రకటన రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటన ప్రకారం కార్మికులకు చెల్లించే వేతనాలను గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని పర్మినెంట్ కనీస వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని 2018 సంవత్సరంలో గత రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ సిబ్బందికి నష్టదాయకంగా తీసుకొచ్చిన జీవో నెంబర్ 51 సవరించి వందలాదిమంది పంచాయతీ కార్మికుల చావుతోనైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరవాలని ఈ చావులకు కారణమైన మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, మరణించిన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం కల్పించాలని, పంచాయతీ కార్మికులకు 10 లక్షల ఇన్సూరెన్స్ కల్పించాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, గ్రామపంచాయతీ సిబ్బందికి 1వ తేదీన వేతనాలు చెల్లించాలని ప్రభుత్వానికి తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నకరకంటి రామచందర్, మండల ఉపాధ్యక్షులు భాష, మండల ప్రధాన కార్యదర్శి రాజసాగర్, కార్యదర్శి రజిని బాబు, శ్రీకాంత్, జిల్లా సభ్యులు మౌనిక, కళా, నీల, లక్ష్మణ్, ప్రభాకర్, కొమురమ్మ, రంగమ్మ, మంజుల, రమ, సమ్మయ్య, మహేందర్, వెంకన్న, తారమ్మ, చంద్రకళ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మునిగాల మొగిలికి మాజీ టెస్కాబ్ చైర్మన్ ఘన నివాళి

### - దిశదిన కర్మలో పాల్గొన్న మాజీ టేస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు



జూన్ 01ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట)అయినవోలు మండల కేంద్రానికి చెందిన మునిగాల రాజు సమ్మయ్య తండ్రి మునిగాల మొగిలి దిశదిన కర్మ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ టేస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు పాల్గొని మునిగాల మొగిలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు బుచ్చిరెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ బరిగెల భాస్కర్, మాజీ సర్పంచ్ జన్న కుమార్‌స్వామి, వాకిటి సంపత్‌రెడ్డి, వార్డు సభ్యులు, మల్లేశం, మాజీ ఎంపీటీసీ స్వామి, రాయుడు, రాజు, వెంకన్న తదితరులు పాల్గొని మునిగాల మొగిలికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## కొడుకు ఎడబాటును తట్టుకోలేక తండ్రి బలవన్మరణం

### -మూడు నెలల క్రితం కుమారుడి మృతి
### -మనోవేదనతో కృంగిపోయిన వృద్ధుడు
### -కుటుంబంలో తీవ్ర విషాదం.. పట్టణంలో విషాద ఛాయలు

జూన్ 1, ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్/వర్ధన్నపేట)

కుమారుడి మరణాన్ని జీర్ణించుకోలేక తీవ్ర మనోవేదనకు గురైన ఓ వృద్ధుడు మృతిచెందిన విషాద ఘటన వర్ధన్నపేటలో చోటుచేసుకుంది. ఈ సంఘటన కుటుంబ సభ్యులతో పాటు స్థానికులను కూడా కలచివేసింది. పోలీసుల వివరాల ప్రకారం, నాగెల్లి బుచ్చయ్య (65) రజక వృత్తికి చెందిన వ్యక్తి. ఇస్త్రీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. అయితే ఆయన పెద్ద కుమారుడు నాగెల్లి సురేష్ మూడు నెలల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. అప్పటి నుంచి కుమారుడి జ్ఞాపకాలతో తీవ్ర మనోవేదనకు గురైన బుచ్చయ్య మానసికంగా కుంగిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుమారుడి మరణాన్ని మరచిపోలేక తరచూ బాధపడుతూ, సరిగా ఆహారం కూడా తీసుకోకుండా ఉండేవాడని, కుటుంబ సభ్యుల వద్ద తన ఆవేదనను వ్యక్తం చేసేవాడని సమాచారం. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆయన ఆత్మహత్యకు పాల్పడ్డారు. కొద్దిసేపటి తరువాత కుటుంబ సభ్యులు గుర్తించి వెంటనే స్పందించినప్పటికీ అప్పటికే ఆయన మృతిచెందినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడి భార్య నాగెల్లి యాకాంతం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ విషాద ఘటనతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోగా, స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ప్రజా సమస్యలు పట్టించుకోవటం లో ప్రజాప్రతినిధులు విఫలం

### రహదారి నిర్మాణానికి అడ్డంకులు చోద్యం చూస్తున్న పాలకులు
### సమస్య పరిష్కారం చేయకపోతే ఆందోళన కొనసాగిస్తాం
### సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ దావుద్



వాజేడు జూన్ 01 మండల పరిధిలోని చేరుకూరు ధర్మవరం రహదారి నిర్మాణం చేపట్టకపోవటం తో గుంతలు ఏర్పడి, ఇరుకు రోడ్డు లో ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, రైతు లు వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు పట్టించుకున్న పాపాన పోలేదని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ దావుద్ అన్నారు. సోమవారం చేరుకూరు -ధర్మవంం ఆర్ అండ్ బి రహదారి దిగ్బంధన కార్యక్రమం లో పాల్గొని వారు మాట్లాడుతూ 2021 లో ఎల్ డబ్ల్యూ ఈ, నిధులలో 13 కోట్ల రూపాయలు ఆనాటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే 3 కిలో మీటర్ల రోడ్డు మాత్రమే ఆపివేశారని,రోడ్డు నిర్మాణం చేపట్టాలి అంటే 47,50,000 రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని లేని యడల నిర్మాణం చేపట్టేది లేదని ఆపివేశారని, ప్రస్తుతం అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నష్టం పరిహారం ఇవ్వకుంట, అటవీ శాఖ అధికారులతో మాట్లాడకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. రోడ్డు నిర్మాణం కోసం జిల్లా మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ లను కలిసి విన్నవించుకున్న ఏమాత్రం ఫలితం లేదని, సమస్య పరిష్కారం చేయకుంట కాలయాపన చేస్తున్నారని,ఇది సరైంది కాదని అన్నారు, ఈ మండలం లో ఉన్న కాంగ్రెస్ నాయకులు సర్పంచులు ఎందుకని రోడ్డు సమస్య పై ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్లాటం లేదని, అటవీ శాఖ చైర్మన్ ఈ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఉండికూడా, అటవీ శాఖ తో ఎందుకని మాట్లాడటం లేదని సమస్య పరిష్కారం కోసం ఎందుకు చొరవ చూపటం లేదని వారు మాట్లాడుతూ అన్నారు.

**సిపిఎం మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు**

మాట్లాడుతూ కర్రే గుట్టలలో 40కిలో మీటర్ల రోడ్డుకు అటవీశాఖ కి ఎంత నష్ట పరిహారం చెల్లించరో అటవీశాఖ వెల్లడించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆధాని, అంబానీలకు ఒక న్యాయం, పేద ప్రజలకు ఒక న్యాయమా అన్నారు,10రోజుల నుండి ఆందోళన చేస్తున్న ఈ ప్రభుత్వం కు చీమకుట్టినట్లు కూడా లేదని, గ్రామపంచాయతి తీర్మానం చేయాలనీ సర్పంచ్ లకు వినతిపత్రం ఇచ్చిన ఫలితం లేదని, ఫారెస్ట్ అధికారులను జీల్లా ఉన్నత అధికారులను ఎందుకని ప్రశ్నించటం లేదని,సమస్య పరిష్కారం కోసం ఎందుకు ఆందోళన బాట పట్టటం లేదని, వాళ్లకు ఉన్న అధికారాలను ఎందుకు ఇపయోగించటం లేదని అన్నారు.

సమస్య పరిష్కారం కు పునుకోకపోతే ఈ ప్రాంత బంద్ తో పాటు జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున రాస్తా రోకో కార్యక్రమం చేపడతామని, రోడ్డు సమస్యను వదిలి పెట్టె ప్రసక్తే లేదని అన్నారు. రోడ్డు సమస్య పరిష్కారం కోసం చేరుకూరు -ధర్మవరం రహదారిపై శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిని బలవంతగా పోలీసులు అరెస్ట్ చేయటం కార్యక్రమం ను విచ్చిన్నం చేయటం సరైంది కాదని, మా శాంతి యుత ఆందోళనను అడ్డుకోవటం ప్రభుత్వ దుర్మార్గపు చర్య అని రఘుపతిరావు మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు జేజ్జరి దామోదర్, బచ్చల క్రిష్ణబాబు, గౌరారపు చంద్రశేఖర్, గార సదక్రిన్, భోగట సత్యం, బలుసుపాటి నరేష్ కుర్సం ప్రవీణ్, పుల్లూరి యశోద, శాంతకుమారి, తదితరలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందించాలి.

**- జోగిపేట్ ఏరియా ఆసుపత్రి, తాలేల్మ, నేరేడిగుంట పీహెచ్‌సీలను ఆకస్మికంగా తనిఖీ చేసిన... జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి లలితాదేవి.**

సంగారెడ్డి, జూన్ 01:( ప్రజా కలం): జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. కె. లలితాదేవి సూచించారు. సోమవారం ఆమె జోగిపేట్ ఏరియా ఆసుపత్రితో పాటు తాలేల్మ, నేరేడిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది విధులకు సమయానికి హాజరవుతున్నారా లేదా అనే అంశాన్ని అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించి, సిబ్బందితో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వివిధ విభాగాలను సందర్శించి పరిశీలించారు. ఆయా ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న మందుల నిల్వలను తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో, గడువు ముగిసిన (ఎక్స్‌పైరీ) మందులు ఎట్టి పరిస్థితుల్లోనూ నిల్వ ఉంచరాదని ఆదేశించారు. రోగులకు అవసరమైన మందులను ఉచితంగా, సకాలంలో అందించాలని, వైద్య సేవల విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్యులు సిబ్బంది సమయం పాలనపాటించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆమె పేర్కొన్నారు.

# ప్రజావాణి సమస్యల సత్వర పరిష్కారంపై దృష్టి సారించాలి: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ .

**- ప్రజలు ఇచ్చిన ప్రతి ఫిర్యాదును పరిష్కరించే దిశగా కలెక్టర్ కృషి.**

సంగారెడ్డి, ప్రతినిధి జూన్ 01 (ప్రజా కలం):

ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా



స్వీకరించి, నిర్ణీత గడువులో పరిష్కరించాలని సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి వివరాలు తెలుసుకుని, సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు. జిల్లాలో డివిజన్ వారీగా, కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 73 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. అందులో కలెక్టరేట్‌కు 38, సంగారెడ్డి డివిజన్‌కు 05, ఆందోల్ డివిజన్‌కు 01, నారాయణఖేడ్ డివిజన్‌కు 9, జహీరాబాద్ డివిజన్‌కు 20 ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు,, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తారా కళాశాలలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం.

సంగారెడ్డి ప్రతినిధి జూన్ 01( ప్రజా కలం):

తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ తెలిపినారు. ఎక్కువగా పొగాకు వాడకములో ప్రపంచ దేశాలలో భారతదేశంలో ఒకటని, యువత పొగాకు దాని పదార్థాలను ఉపయోగించి అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపినారు. ధూమపానం మరియు మద్యపానం ఆరోగ్యానికి హానికరమే కాకుండా క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని, ప్రధానంగా ధూమపానం చేసేవారి పక్కన ఉండి ఆ పొగను పీల్చే వారికి కూడా క్యాన్సర్ సంబంధ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలిపినారు. పొగాకు ఉత్పత్తులను అమ్మిన, కొన్న నేరమని తెలిపినారు. నేటి యువత ధూమపానము, మద్యపానము బారిన పడకుండా జాగ్రత్త పడాలని ,అప్పుడే ప్రమాదకరమైన క్యాన్సర్ వంటి వ్యాధులు దూరంగా ఉండటమే కాక మానసికంగా మరియు శారీరకంగా ఆనందకరమైన జీవితాన్ని గడపవచ్చునని తెలిపినారు . ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ సందర్భంగా పొగాకు వాడకానికి సంబంధించి అవగాహన కల్పించడానికి ర్యాలీని నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.




# పండగ వాతావరణం లో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవాలు

**మన్ సాన్ పల్లిలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన మంత్రి దామోదర రాజనర్సింహ**

**పేదల సొంతింటి కల సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు**

**లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయించిన ప్రజాప్రతినిధులు అధికారులు**



సంగారెడ్డి, ప్రతినిధి జూన్ 01: ( ప్రజా కలం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎంతో కీలకమైన గృహప్రవేశాల మహోత్సవం జిల్లాలో సోమవారం పండుగ వాతావరణంలో ఘనంగా జరిగాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసిఫాబాద్లో ఇందిరమ్మ ఇళ్లకు ప్రారంభోత్సవాలు చేసిన నేపథ్యంలో జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలోను ఇందిరమ్మ పథకం కింద నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారుల ఇండ్లను ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రారంభోత్సవాలు చేసారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొని లబ్ధిదారులతో గృహప్రవేశాలను చేయించారు.

ఆందోల్ మండలం మన్సాన్ పల్లిలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులచే గృహప్రవేశాలు చేయించారు. నీరుడి జ్యోతి, గొల్ల లావణ్య, వంగ సుజాత లబ్ధిదారుల ఇండ్లను మంత్రి ప్రారంభించి గృహప్రవేశాలు చేయించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదలకు సొంతింటి కలను సాకారం చేయడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. దశాబ్దాలుగా గూడు కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం అందించేందుకు ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు మాత్రమే కాదని, కుటుంబానికి భద్రత, ఆత్మవిశ్వాసం, సామాజిక గౌరవాన్ని కల్పించే ఆస్తి అని పేర్కొన్నారు.

రాష్ట్రంలోని ప్రతి అర్హత గల కుటుంబానికి సొంత ఇంటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, సొంత ఇంటి కల నిజం కావడం జీవితంలో మరచిపోలేని ఆనందమని పేర్కొన్నారు. ప్రభుత్వం తమ కుటుంబాలకు శాశ్వత భద్రతను కల్పించిందని, సమాజంలో ఆత్మగౌరవంతో జీవించే అవకాశం కల్పించిందని ఆనందం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి, జిల్లా మంత్రికి మరియు ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ పాండు, స్థానిక ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, తహసీల్దార్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల విద్యార్థి వివేక్ జాతీయ విజయం

**-JEE అడ్వాన్స్‌డ్--2026లో ఆల్ ఇండియా 850వ ర్యాంక్ సాధించిన వివేక్.**

**--ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షల్లో మరోసారి జిల్లాకు కీర్తి తెచ్చిన ప్రతిభావంతుడు**



**రాజన్న సిరిసిల్ల జూన్ 01 (ప్రజాకలం ప్రతినిధి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామానికి చెందిన గాజుల వివేక్ దేశవ్యాప్తంగా నిర్వహించిన ప్రతిష్ఠాత్మక జేఈఈ {JEE} అడ్వాన్సుడ్ – 2026 పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియా 850వ ర్యాంక్ సాధించాడు. ఓబీసీ కేటగిరీలో 136వ ర్యాంక్ దక్కించుకొని జిల్లా ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాడు. ఐఐటీల్లో ప్రవేశానికి నిర్వహించే ఈ అత్యంత పోటీ పరీక్షలో వివేక్ సాధించిన ర్యాంక్‌తో ప్రముఖ ఐఐటీల్లో సీటు పొందే అవకాశాలు మెరుగయ్యాయి. ఇప్పటికే జీజుజు మేయిన్–2026లో 99.84 పర్సంటైల్ సాధించి తన ప్రతిభను చాటుకున్న వివేక్ తాజాగా అడ్వాన్స్‌డ్‌లోనూ రాణించి మరోసారి తన సత్తా నిరూపించాడు. సాధారణ గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన గాజుల వివేక్ తల్లిదండ్రులు గాజుల శ్రీనివాస్ – లావణ్య, కుటుంబ ఆర్థిక పరిస్థితులు పరిమితంగా ఉన్నప్పటికీ విద్యనే లక్ష్యంగా చేసుకొని కష్టపడి చదివిన వివేక్ విజయగాథ పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. తండ్రి శ్రీనివాస్ సిరిసిల్లలో డిప్లొమా విద్య పూర్తి చేసి అనంతరం హైదరాబాదులో బీటెక్ అభ్యసించి భారతీయ రైల్వే శాఖలో ఉద్యోగం సంపాదించారు. గత రెండు దశాబ్దాలుగా రైల్వే ఎలక్ట్రిషన్ విభాగంలో సీనియర్ సెక్షన్ ఇంజనీయర్ గా సేవలందిస్తూ ప్రస్తుత హైదరాబాద్లో విజిలెన్స్ విభాగంలో చీఫ్ విజిలెన్స్ ఇన్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్నారు,తల్లి లావణ్య గృహిణిగా కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తున్నారు, తల్లిదండ్రులు ప్రోత్సాహం, క్రమశిక్షణతో కూడిన మార్గదర్శకత్వం వివేక్ విద్యాభ్యాసం హైదరాబాద్‌లోని ప్రముఖ విద్యాసంస్థల్లో సాగింది. పదో తరగతిలో సీబీఎస్ఈ విధానంలో 97.5 శాతం మార్కులు, ఇంటర్మీడియట్‌లో 99 శాతం మార్కులు సాధించి విద్యా ప్రస్థానంలో వరుస విజయాలను నమోదు చేశాడు. రాష్ట్ర స్థాయి ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష ఈఏపీసెట్‌లో 138వ ర్యాంక్ సాధించడం ద్వారా తన ప్రతిభను మరోసారి చాటుకున్నాడు. జాతీయ స్థాయిలో నిర్వహించే జేఈఈ మెయిన్ పరీక్షకు దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు హాజరుకాగా, వారిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కొద్ది మందికే జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో అవకాశం లభిస్తుంది. అలాంటి కఠిన పోటీ మధ్య వివేక్ ఆల్ ఇండియా 850వ ర్యాంక్ సాధించడం విశేషమని విద్యావేత్తలు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా గాజుల వివేక్ మాట్లాడుతూ, నిరంతర కృషి, క్రమశిక్షణతో కూడిన ప్రణాళికాబద్ధమైన చదువే విజయానికి కారణం.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం ఎంతో దోహదపడింది. భవిష్యత్తులో అత్యుత్తమ సాంకేతిక నిపుణుడిగా దేశానికి సేవ చేయాలన్నదే నా లక్ష్యం అని తెలిపారు. వివేక్ విజయంపై జిల్లా ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, విద్యార్థి సంఘాలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపి జిల్లా నుంచి జాతీయ స్థాయిలో మరో విద్యార్థి ప్రతిభ చాటుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం.

**పరేడ్ రిహార్సల్స్‌ను పరిశీలించిన జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి.**

**పరేడ్ గ్రౌండ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.**

సంగారెడ్డి ప్రతినిధి జూన్ 01 ( ప్రజా కలం ): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్‌ను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ తెలిపారు.

ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు



చేసిన వివిధ స్టాల్స్, భద్రత ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అత్యంత ప్రతిష్మాత్మకంగా నిర్వహించే ఈ వేడుకల్లో పోలీసు శాఖ తరపున నిర్వహించే పరేడ్ ఆకర్షణీయంగా, గౌరవప్రదంగా ఉండేలా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని సూచించారు. కవాతులో పాల్గొనే ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది తమ వృత్తిపరమైన నైపుణ్యం, క్రమశిక్షణను ప్రతిబింబించే విధంగా వ్యవహరించాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో ఎలాంటి అలసత్వానికి తావు ఇవ్వకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి పరేడ్ కమాండర్ మరియు పోలీసు సిబ్బంది నిర్వహిస్తున్న పరేడ్ రిహార్సల్స్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు.



# ఐదుగురు దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేత

**-కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేసిన దివ్యాంగులు.**

రాజన్న సిరిసిల్ల, జూన్ -01 ప్రజా కలం ప్రతినిధి : ఐదుగురు దివ్యాంగుల ఇబ్బందులపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సత్వరం స్పందించి.. వారి సమస్యకు పరిష్కారం చూపారు. కోనరావుపేట మండలం వట్టిమల్లకు చెందిన లింగంపల్లి లక్ష్మి, వేములవాడ పరిధిలోని తిప్పాపూర్ కు చెందిన నాగుల అశోక్, కోనరావుపేట మండలం సుద్దాల కు చెందిన కుడుకల దేవయ్య, కోనరావుపేట మండలం నిమ్మపల్లి కి చెందిన ఇద్దగిరి లక్ష్మణ్, తంగళ్లపల్లి మండలం నర్సిములపల్లికి చెందిన సోమురెడ్డి రాజు దివ్యాంగులు సోమవారం ఐడీఓసీకి రాగా, వారితో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. వారు ఎక్కడి నుంచి వచ్చారు? ఏ సమస్యపై వచ్చారో అడిగి తెలుసుకున్నారు. వారి ఇబ్బందిని తెలుసుకొని తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వారికి బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు అందజేయాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజంను ఆదేశించారు. వారికి వెంటనే బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు, హెల్మెట్ జిల్లా కలెక్టర్ అందజేశారు. తమ సమస్య, ఇబ్బందులను అర్థం చేసుకొని మానవతా దృక్పథంతో బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు అందజేసిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు దివ్యాంగులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

**-కలెక్టర్ గరిమ అగ్రవాల్. -291 దరఖాస్తుల రాక.**

రాజన్న సిరిసిల్ల, జూన్ 01 ప్రజా కలం ప్రతినిధి ఈ : ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని



ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. అధికారులు బాధ్యతగా వ్యవహరించి ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. కాగా ప్రజావాణి మొత్తం 291 దరఖాస్తులు వచ్చాయి.

డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తో పాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాలలోనూ ప్రజావాణి కొనసాగుతుందని, స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని సూచించారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పథకం తో నెరవేరుతున్న పేదల సొంతింటి కల

**-టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**

సంగారెడ్డి ప్రతినిధి జూన్ 01 ( ప్రజా కలం):

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం తో పేదల చిరకాల వాంఛ అయిన సొంతింటి కల నెరవేరుతుందని టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. సోమవారం కంది మండలం కవలంపెట్ లో లబ్ధిదారులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భం గా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యం లో అమలుచేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా రాష్ట్రం లో పేదల సొంతిటి కల నెరవేరుతుందని అన్నారు. సంగారెడ్డి జిల్లాకు మరో పదివేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం సంతోషకరమన్నారు. ఇందిరమ్మ ఇంటి కోసం ఇప్పటికీ దరఖాస్తు చేసుకోని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ జూలకంటి ఆంజనేయులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రామ్ చందర్ నాయక్, కవలంపేట సర్పంచ్ కుమ్మరి స్వాతి శ్రీశైలం, కంది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.





## లక్ష్మారెడ్డిని సిపిఐ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు

మహేశ్వరం, జూన్ 01, (ప్రజా కలం)

తెలంగాణ రాష్ట్ర కార్యాలయం భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు గారిని కలిసి కార్మికుల కోసం పేదవాని కోసం 30 సంవత్సరాలు ఎర్రజెండా పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేసిన వి లక్ష్మారెడ్డి ఈరోజు సిపిఐ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకొని వెళ్ళిన మా బాలాపూర్ మండల్ ఇన్చార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి ఆధ్వర్యంలో కామ్రేడ్ కూనమినేని సాంబశివరావు చేతుల మీదుగా కండువా కప్పడం జరిగింది. రవీంద్ర చారి అన్నగారు పార్టీ బలోపేతానికి పార్టీకి సేవ చేసే కార్యకర్తలు అవసరమని కష్టపడే నిజాయితీపరులు పార్టీలో చేర్చాలని అందుకు ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టామని మునుముందు పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీ నిబంధనలకు కట్టుబడి ఉన్నవారు మన పార్టీలోకి మునుముందు వస్తారని అన్నారు.

## అంతర్జాతీయ పోటీల్లో మెరిసిన సంగారెడ్డి మాస్టర్ అథ్లెటిక్స్ క్రీడాకారులు

### అభినందించిన ఎమ్మెల్యే జిఎంఆర్..

పటాన్ చేరు జూన్ 1 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్చెరు నేటి తరం యువతకు స్ఫూర్తిని అందించేలా అంతర్జాతీయ పోటీల్లో సంగారెడ్డి జిల్లాకు చెందిన మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ క్రీడాకారులు అద్భుతమైన ప్రదర్శన అందించి.. భారతదేశ గొప్పతనాన్ని అంతర్జాతీయ వేదికపై గర్వపడేలా చేయడం అభినందనీయమని పటాన్చెరు శాసన సభ్యులు, మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్ర చీఫ్ ప్యాట్రాన్ గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు గత నెల 23, 24వ తేదీలలో శ్రీలంక రాజధాని కొలంబోలో జరిగిన మాస్టర్స్ అథ్లెటిక్స్



ఇంటర్నేషనల్ మీట్ లో భారత దేశం తరపున సంగారెడ్డి జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కు చెందిన 14 మంది క్రీడాకారులు (35 సంవత్సరాల నుండి 100 సంవత్సరాల లోపు) వివిధ క్రీడా పోటీలలో పాల్గొన్నారు. మొత్తం 52 పతకాలు సాధించగా..వీటిలో బంగారు పతకాలు 27, వెండి పతకాలు 11, కంచు పతకాలు 4 ఉన్నాయి ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే జిఎంఆర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గత 20 సంవత్సరాలుగా తమ క్రీడా పోటీలకు సంపూర్ణ సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ 80, 90 ఏళ్ల వృద్ధాప్యంలోను అంతర్జాతీయ పోటీలలో పాల్గొని ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని అభినందించారు. రాబోయే రోజుల్లోనూ మరిన్ని పథకాలు సాధించాలని అభిలాషించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఫహీం ఇక్బాల్, ప్రధాన కార్యదర్శి శామ్యూల్, ఉపాధ్యక్షులు బాలయ్య, నరేందర్ రెడ్డి, భాస్కరరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎల్లోర, సభ్యులు కరుణాకర్ రావు, మల్లయ్య గౌడ్, నిర్మల, అనసూయ, సరోజినీ, తదితరులు పాల్గొన్నారు.

## పేదోడికి గూడు, కూడు ఇందిరమ్మ రాజ్యంలోనే మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, జూన్ 01,(ప్రజా కలం)

మహేశ్వరం, సుభాన్ పూర్, మాణిక్యమ్మగూడ, చిన్నతూర్పు గ్రామాల్లోని ఇందిరమ్మ లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశం చేశారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్న పేదోడికి కూడు, గూడు కల్పించేది నాటి నుంచి నేటి





వరకు ఇందిరమ్మ రాజ్యంలోనేన్నారు కేఎల్ఆర్. సన్నబియ్యం ఇస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి గారికి దక్కుతుందన్నారు. దశాబ్ద కాలంలో ఒక్క ఇల్లు కట్టించని బీఆర్ఎస్ కు కాంగ్రెస్ సర్కార్ ను విమర్శించే అర్హత లేదన్నారు. లక్ష్మారెడ్డి పర్యటనతో కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా కాన్వాయ్ లో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి సహా పలువురు నేతలు పాల్గొన్నారు.





## అక్రమ నిర్మాణాలకు అండగా టౌన్ ప్లానింగ్ అధికారులు

# తుక్కుగూడలో జోరుగా అక్రమ నిర్మాణాలు




- గతంలో నోటీసులు ఇచ్చిన షేడ్లు నిర్మాణాలు పూర్తి ఎలా జరుగుతాయి
- తుక్కుగూడలో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే పట్టించుకోని అధికారులు
- అక్రమ నిర్మాణాలపై జిహెచ్ఎంసి అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు
- అధికారులకు ముడుపులు ముడుతే అక్రమాలు సక్రమం అవుతాయా...
- జోరుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు చర్యలు తీసుకోవడంలో మౌనం
- బడా బాబులకు ఒక న్యాయం నిరుపేదలకు మరొక న్యాయమా.....
- పత్రికల్లో కథనాలు వచ్చిన చర్యలు తీసుకోవడంలో అధికారుల మొద్దు నిద్ర
- అసలు తుక్కుగూడలో జిహెచ్ఎంసి అధికారులు ఉన్నారా అనే అనుమానం
- అక్రమ నిర్మాణాలపై శంషాబాద్ జోనల్ కమిషనర్ జోక్యం చేసుకోవాలి

**మహేశ్వరం, మే 31,(ప్రజా కలం)**

తుక్కుగూడ జిహెచ్ఎంసి పరిధిలో భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న జిహెచ్ఎంసి అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పలు పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా జిహెచ్ఎంసి కమిషనర్ సుమన్ రావు, అప్పడి టి పి ఓ అక్రమ షెడ్లకు నోటీసులు జారీ చేశారు. నోటీసులు జారీ చేసిన అక్రమ షెడ్లు పూర్తి చేసి వ్యాపారాలు కూడా ప్రారంభించారు. అంటే అధికారులు తెలిసి జరుగుతుందా తెలియక జరుగుతుందా జరిగిన అధికారులు పట్టించుకోకపోవడానికి గల కారణాలేంటి అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అసలు అధికారులు జిహెచ్ఎంసి పరిధిలో ఉన్నారా లేక




నిద్రపోతున్నారా అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. లేక అధికారులకు ముడుపులు ముడుతే మాకేం తెలియ నట్టు మౌనంగా ఉన్నారా అన్నట్టు ప్రజలు భావిస్తున్నారు. పత్రికల్లో కథనాలు వచ్చిన అధికారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజల పలు అనుమానాలు ఉత్తమవుతున్నాయి పత్రికల్లో అక్రమ నిర్మాణాలపై కథనాలు వస్తే నోటీసులు జారీ చేసి అధికారులు చేతులు దులుపుకున్నారు. తుక్కుగూడ పరిధిలో అక్రమ ఇండ్ల నిర్మాణాలు షేడ్ల భారీగా జరుగుతున్న అధికారులకు కనిపించడం లేదా లేక కనిపించిన కనిపించనట్టు నటిస్తున్నారా... అక్రమాల పై ఎంతమంది ఫిర్యాదు చేసిన అధికారులు మాత్రం మౌనం వహిస్తున్నారు. అదే నిరుపేదలు ఇల్లు కట్టుకుంటే పర్మిషన్ లేదని వెంటనే కూల్చివేస్తారు. బడబాబులు కట్టుకున్న మాత్రం ఎలాంటి అనుమతులు లేకుండా వారి జోలికి వెళ్లరు. ముడుపులు ముడితే పట్టించుకోరా... ఇలాగే కొనసాగితే తుక్కుగూడ అక్రమ నిర్మాణాలకు అడ్డాగా తయారవుతుందని యదేచ్ఛగా ఎన్ని అక్రమాలు జరిగిన అధికారులు కళ్ళు మూసుకొని ఉంటారా అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. లేక మొద్దు నిద్రలో ఉన్నారా అని తుక్కుగూడ జిహెచ్ఎంసి కార్యాలయంలో అసలు అధికారులు ఉంటున్నారా అధికారుల నిర్లక్ష్యంపై సర్వత్ర ఆందోళన వ్యక్తం అవుతుంది. ఇప్పటికైనా అధికారులు



వెంటనే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## నాణ్యమైన బోధనకు గీతం ప్రోత్సాహం

### ఫిజిక్స్ అధ్యాపకుల శిక్షణ ప్రారంభోత్సవంలో గీతం అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు

పటాన్ చేరు జూన్ 1 (ప్రజా కలం) ప్రతినిధి

భౌతికశాస్త్ర ఉపాధ్యాయులను నాణ్యమైన శిక్షణతో ప్రోత్సహించి, ఆ రంగాన్ని అభివృద్ధి చేయాలనే విద్యాపరమైన బాధ్యతగానే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు స్పష్టీకరించారు. 'అధునాతన భావనలు, బోధనా పద్ధతులు, విద్యా సాధనాలు' అనే అంశంపై నిర్వహిస్తున్న మూడు రోజుల భౌతికశాస్త్ర ఉపాధ్యాయుల వృత్తి వికాస కార్యక్రమం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో సోమవారం లాంఛనంగా ప్రారంభమైంది. ఇండియన్ ఫిజిక్స్ అసోసియేషన్ (ఐపీఏ) విశాఖపట్నం విభాగం సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ, భౌతికశాస్త్ర రంగంలోని ప్రముఖ నిపుణుల నుంచి అధునాతన భావనలు, ఆచరణాత్మక అనువర్తనాలను నేర్చుకోవడానికి లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మూడు రోజుల కార్యక్రమ స్వరూపాన్ని గీతం విశిష్ట ఆచార్యుడు ప్రొఫెసర్ బి.వి.ఆర్. టాటా వివరిస్తూ, ఉదయం సైద్ధాంతిక చర్చలు, భోజనానంతరం ఆచరణాత్మక శిక్షణ ఉండేలా ఈ కార్యక్రమాలను రూపొందించామని తెలిపారు. పలువురు విద్యా నిపుణులు తమ జ్ఞానం, అనుభవాలను పంచుకుంటారని చెప్పారు

గీతం సైన్స్ డీన్ ప్రొఫెసర్ అనంత రామకృష్ణ మాట్లాడుతూ, భౌతికశాస్త్రం అత్యంత ఆకర్షణీయమైన విషయాలలో ఒకటని, అంతిమ జ్ఞానానికి పునాదిగా అభివర్ణించారు. సైన్స్ ఆర్థిక విజయానికి దారితీయదనే (టెకీల వలె బాగా సంపాదించలేము) సాధారణ అపోహను ప్రస్తావిస్తూ, శాస్త్రీయ జ్ఞానం ద్వారా ఆర్థిక విలువను సృష్టించడంలో పేటెంట్ చట్టాలు, ఆవిష్కరణలు, ఉత్పత్తి అభివృద్ధి యొక్క ప్రాముఖ్యత ఆయన వివరించారు. విద్యార్థులు సైన్స్ విద్యను ఆర్థికంగా అర్థవంతంగా మార్చాల్సిన అవసరాన్ని ఆయన ఉద్ఘాటించారు. అనంతరం, ఇందులో పాల్గొంటున్న వారిలో ఉత్సుకతను రేకెత్తించేందుకు, శాస్త్రీయ ఆవిష్కరణలో ముడిపడి ఉన్న ఆచరణాత్మక సమస్యలు, పారిశ్రామిక అనువర్తనాలు, ఆర్థిక విలువను ప్రదర్శిస్తూ, 'విద్యుదయస్కాంతత్వం: కొన్ని నిజ జీవిత అనువర్తనాలు' అనే అంశంపై ఆయన తొలి సాంకేతిక కార్యక్రమాన్ని నిర్వహించారు

గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లో అందుబాటులో ఉన్న విద్య, పరిశోధనా సౌకర్యాలను డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా పరిచయం చేశారు. ముఖ్యంగా, అంతర్విభాగ పరిశోధనకు కేంద్రంగా పనిచేసే మల్టీడిసిప్లినరీ యూనిట్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ (వీఖ=×) ల్యాబ్స్ ను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. గీతం హైదరాబాదు ప్రాంగణంలోని అధునాతన ప్రయోగశాలలను సందర్శించాలని ఈ శిక్షణలో పాల్గొంటున్న వారందరినీ ఆయన ఆహ్వానించారు ఐఐటీ మద్రాసు భౌతికశాస్త్ర విభాగం నుంచి పదవీ విరమణ చేసిన ఆచార్య నటరాజన్, గీతం విశిష్ట ఆచా ర్యుడు, సెంటర్ ఫర్ ఇంటర్ డిసిప్లినరీ సైన్స్ కు చెందిన ప్రొఫెసర్ జి.రవికుమార్ తన అనుభవాన్ని పంచుకున్నారు. మంగళవారం (రెండవ రోజున) ఐఐఎస్సీ బెంగళూరు భౌతికశాస్త్ర విభాగ అసోసియేట్ ప్రొఫెసర్ ఆచార్య విభోర్ సింగ్, భాభా అణు పరిశోధనా సంస్థ (బార్క్) పూర్వ శాస్త్రవేత్త జి.ఏ.రామారావు ఉపన్యసించనున్నారు. మరో రెండు రోజుల పాటు కొనసాగనున్న ఈ శిక్షణా కార్యక్రమాన్ని డాక్టర్ జి.సాయిప్రీతి, డాక్టర్ టి.విశ్వం సమన్వయం చేస్తున్నారు.



## విద్యతోనే బంగారం భవిష్యత్తు- శ్రీగణేష్

### ప్రతిభావంతులైన విద్యార్థులకు అభినందనలు

కంటోన్మెంట్:జూన్ 1 ప్రజా కలం ప్రతినిధి

జీవితంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలంటే ఒక్క విద్యతోనే సాధ్యమవుతుందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ స్పష్టం చేశారు. శ్రీగణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మడ్ ఫోర్డ్ పాఠశాలలో సోమవారం నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన 45 మంది విద్యార్థిని, విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన విద్యార్థులకు ఎమ్మెల్యే శ్రీగణేష్ చేతుల మీదుగా మెరిట్ స్కాలర్‌షిప్‌లు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే



శ్రీగణేష్ మాట్లాడుతూ..ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివి, ప్రతికూల పరిస్థితులను అధిగమించి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులంతా కంటోన్మెంట్ నియోజకవర్గానికే గర్వకారణమని కొనియాడారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకుని, తమ తల్లిదండ్రులకు, గురువులకు, నియోజకవర్గానికి మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువు ఆగిపోకూడదన్నదే తమ ధ్యేయమని, విద్యార్థుల విద్యాభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. అర్హులైన పేద విద్యార్థులకు మంచి కళాశాలల్లో సీట్లు ఇప్పించడానికి తన శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగమే ప్రతిష్టాత్మక స్కిల్ యూనివర్సిటీ' ఏర్పాటు చేశారాని ఎమ్మెల్యే గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ విష్ణు వర్ధన్, కో-ఆర్డినేటర్ షెడ్రక్, వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, కళాశాలల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# త్రాగునీరు కృష్ణ వాటర్ రాక అల్లాడుతున్న మంఖల్ 67 వ డివిజన్ గ్రామ ప్రజలు

- త్రాగునీరు కృష్ణ వాటర్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు రాదో తెలియని పరిస్థితి
- గ్రామానికి ప్రతి రోజు 5 లక్షల 70 వేల లీటర్ల రావాల్సిన వాటర్ 70 వేలు వస్తే ఎలా సరిపోతుందా...
- గ్రామ పంచాయతీగా ఉన్నామా మున్సిపల్ గా ఉన్నామా జిహెచ్ఎంసి లో ఉన్నామా...
- జిహెచ్ఎంసి లో విలీనం తర్వాత మెరుగుపడాల్సిన సౌకర్యాలు సమస్యలుగా మారడం ఏంటి...?
- అసలు జిహెచ్ఎంసి అధికారులు ఉన్నారా....
- గ్రామపంచాయతీగా ఉన్న ప్రజా బోర్లు ఇప్పుడు ఎందుకు పని చేయకుండా చేశారు
- మంచినీటితో అల్లాడుతున్న కనికరం లేని జిహెచ్ఎంసి అధికారులు
- మిషన్ భగీరథ అధికారులు జిహెచ్ఎంసి అధికారుల సమన్వయ లోపం ప్రజలకు శాపంగా మారిందా
- మంచినీటి సమస్య పరిష్కారం చేయకపోతే భారీ ఎత్తున ధర్నా చేస్తాం
- రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మణికొండ నర్సింగ్ రాజ్

మహేశ్వరం, జూన్ 01,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మంఖల్ జిహెచ్ఎంసి పరిధిలో మున్సిపల్ నుండి జిహెచ్ఎంసి విలీనమైనప్పటి నుండి 67వ డివిజన్ మంఖల్, ఇమామ్ గూడ, హర్ష గూడ లో త్రాగునీరు సమస్య విపరీతంగా ఉన్న జిహెచ్ఎంసి అధికారులు పట్టించుకోవడంలేదని రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మణికొండ నర్సింగ్ రాజ్ మండిపడ్డారు. మున్సిపల్ నుండి జిహెచ్ఎంసి గా మారిన తర్వాత ప్రజా సౌకర్యాలు మెరుగుపడాల్సింది పోయి ప్రజలకు సమస్యలకు భారంగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు మాత్రం ఇంటి పన్ను మాత్రం ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. మిషన్ భగీరథ అధికారులు జిహెచ్ఎంసి అధికారుల సమన్వయ లోపం ప్రజలకు శాపంగా మారిందా అని అన్నారు.ప్రజలకు సమస్యలు ఉన్నాయి తీర్చమంటే మాత్రం మాకు తెలియదు శంషాబాద్ జిహెచ్ఎంసి కార్యాలయానికి వెళ్లి అడగమంటున్నారు ఇదెక్కడి న్యాయం అంటూ నర్సింగ్ రాజ్ ఆందోళన వ్యక్తం చేశారు. జిహెచ్ఎంసిలో విలీనమైన తర్వాత ఎక్కువ వాటర్ రావాల్సింది పోయి అసలు త్రాగునీరు ఎప్పుడొస్తుందో ఎప్పుడు రాదా కూడా తెలియని పరిస్థితి ఏర్పడింది. జిహెచ్ఎంసిగా ఎం మారిన తర్వాత మెట్రో వాటర్ కలెక్షన్ ఎందుకు ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు గ్రామ జనాభా ప్రకారం ప్రతిరోజు రావాల్సిన వాటర్ ఐదు లక్షల 70,000 లీటర్లు అయితే కేవలం 70 వేలు లీటర్లు వస్తే ఎలా సరిపోతుంది. 10 సంవత్సరాల నుండి జనాభా చాలా పెరిగింది. పెరిగిన జనాభా ప్రకారం ప్రతి రోజు వాటర్ ఎక్కువ రావాలి కానీ అది కూడా రావడం లేదు అసలే వాటర్ రావడం లేదు ప్రజలు అధికారులకు ఫిర్యాదులు చేసిన ఎవరు కూడా పట్టించుకోవడం లేదని మాకు తెలియదు అన్నట్టు సమాధానం ఇస్తున్నారు. గతంలో గ్రామపంచాయతీ ఉన్నప్పుడు వేసిన ప్రజా బోర్లు పనిచేయడం లేదు వాటిని కనీసం రిపేరు కూడా చేయకుండా గాలికి వదిలేశారు. అటు ప్రజా బోర్లు పనిచేయక ఇటు త్రాగునీరు రాక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న అధికారులకు కనికరం లేకుండా పోయిందని నర్సింగ్ రాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు పట్టించుకోని వాటర్ సమస్యను పరిష్కారం చేయాలని కోరుతున్నారు. లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి కార్యాలయం ముందు భారీ ధర్నా చేస్తామని నర్సింగ్ రాజ్ హెచ్చరించారు.



# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తాం

- ప్రజా పాలనలో ప్రతీ ఇంటికి కాంగ్రెస్ సంక్షేమం
- మహేశ్వరం మండలంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాల్లో పాల్గొన్న
- మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, జూన్ 01, (ప్రజా కలం)

మహేశ్వరం మండలంలో ఇవాళ 32 ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించామని కె ఎల్ ఆర్ తెలిపారు. డబిల్ గూడ, సుభాన్ పూర్, మాణిక్యమ్మగూడ, మన్సాన్ పల్లి, చిన్నతూర్పు, అమీర్ పేట, మహేశ్వరం, గంగారం తండా గ్రామాల్లో పలు నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశాల కార్యక్రమంలో కె ఎల్ ఆర్ మాట్లాడారు. రేపు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజాపాలనలో ప్రతీ ఇంటికి కాంగ్రెస్ సంక్షేమం చేరుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కలను పేదలకు నెరవేర్చుతున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి గారికే దక్కుతుందని లక్ష్మారెడ్డి అన్నారు. గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రెండో విడతలో 2.50 లక్షల ఇండ్లను మంజూరు చేయనున్నట్లు కిచ్చెన్నగారు తెలిపారు. సన్నబియ్యం ఇచ్చి ప్రతీ పేదవాడి కడుపునింపేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. దశాబ్ద కాలంలో ఒక్క ఇల్లు కట్టించని బీఆర్ఎస్ కు కాంగ్రెస్ సర్కార్ ను విమర్శించే అర్హత లేదన్నారు. కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా కాన్వాయ్ లో పాల్గొనటంతో చూపరులను భారీ కార్ల వరుస ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ ఛైర్ పర్సన్ తీగల అనితారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి సహా నేతలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## నూతన కమిషనర్‌కు చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ శుభాకాంక్షలు

గజ్వేల్:01 జూన్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా సోమవారం రోజు బాధ్యతలు స్వీకరించిన గణేష్ రెడ్డిని మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్ కార్ పద్మాబాయి నర్సింగ్ రావు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

ఈ సందర్భంగా కమిషనర్ కార్యాలయంలో ఆయనను కలిసి,శాలువాతో ఘనంగా సన్మానించి పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి పాలకమండలి తో కలిసి నూతన కమిషనర్ సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.



# ప్రో కబడ్డీ లీగ్‌కు సిద్దిపేట క్రీడాకారుడు లారెన్ ఎంపిక

## యువతకు స్ఫూర్తిదాయకమన్న జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.సి. సంతోష్

గజ్వేల్:01 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్‌కు చెందిన కబడ్డీ క్రీడాకారుడు లారెన్ ప్రతిష్టాత్మక ప్రో కబడ్డీ లీగ్‌కు ఎంపిక కావడం పట్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.సి. సంతోష్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం గజ్వేల్‌లో ఆయన మాట్లాడుతూ, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యుడు లారెన్ ప్రో కబడ్డీ లీగ్‌కు ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ప్రస్తుతం లారెన్ కేరళలో జరుగుతున్న కబడ్డీ పోటీల్లో పాల్గొంటున్నాడని,త్వరలో తెలంగాణకు రానున్నాడని తెలిపారు.సిద్దిపేట జిల్లా నుంచి జాతీయ స్థాయిలో ప్రో కబడ్డీ లీగ్‌కు ఎంపిక కావడం యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ అందిస్తున్న శిక్షణ, ప్రోత్సాహం వల్లే లారెన్‌కు ఈ అవకాశం దక్కిందన్నారు. కఠిన శ్రమ, క్రమశిక్షణ ఉంటే లక్ష్యాలను సాధించవచ్చని, యువత క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శివకుమార్‌తో పాటు జిల్లా కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ప్రో కబడ్డీ లీగ్‌లో అడుగుపెడుతున్న లారెన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.







# పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరూ భాగస్వాములు కావాలి.

## జూన్ 1 నుంచి 12 వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు జిల్లా కలెక్టర్ కే. హైమావతి.

సిద్దిపేట ప్రజాకలం జూన్ 01.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జూన్ 1 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించనున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ కే. హైమావతి, జిల్లా అటవీశాఖ అధికారి పద్మజారాణితో కలిసి సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, అడవులు మరియు వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

ప్రజల్లో పర్యావరణంపై అవగాహన పెంపొందించేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అటవీశాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో అడవులు, వన్యప్రాణులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్న ఆమె, ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. పర్యావరణ హిత చర్యలను ప్రోత్సహిస్తూ గ్రామాలు, పట్టణాల్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అటవీశాఖ అధికారులకు సూచించారు. జూన్ 5న నిర్వహించనున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ, అడవులు మరియు వన్యప్రాణుల సంరక్షణపై ప్రజల్లో చైతన్యం కల్పించేలా కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్, డీఆర్వో నాగరాజమ్మ, అటవీశాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 1989-90 బ్యాచ్ రావిరాల ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు సమ్మేళనం

- జ్ఞాపకాలను నెమరు వేసుకున్న పూర్వ విద్యార్థులు
- 35 సంవత్సరాల తర్వాత కలిసిన 89-90 బ్యాచ్ పూర్వ విద్యార్థులు
- పూర్వ విద్యార్థుల సమ్మేళనం పట్ల సంతోషం వ్యక్తం చేసిన రావిరాల పూర్వ విద్యార్థులు
- ఒకరి నొకరు కలిసి చేదు తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్న రావిరాల పూర్వ విద్యార్థులు




మహేశ్వరం, జూన్ 01,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ జిహెచ్ఎంసి రావిరాల గ్రామంలో 1989-90 బ్యాచ్ రావిరాల ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు 35 సంవత్సరాల తర్వాత కుటుంబ సభ్యులతో సహా అందరూ కలిసి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించుకున్నారు. ఆదివారం నాడు కల్వకోల్ లక్ష్మీ దేవమ్మ ఫంక్షన్ హాల్ లో ఘనంగా రావిరాల గ్రామం ప్రాథమిక పాఠశాలలో పదవ తరగతి చదివిన 1989- 90 బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థులు 35 సంవత్సరాల తర్వాత విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో సహా సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

కార్యక్రమంలో పూర్వ విద్యార్థులందరూ కలుసుకొని తమ జ్ఞాపకాలను నెంబరు వేసుకున్నారు. 35 సంవత్సరాల తర్వాత కలవడం చాలా సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇన్ని సంవత్సరాల తర్వాత మేము కలుస్తామని అనుకోలేదని తమ అభిప్రాయాన్ని పూర్వ విద్యార్థులు వ్యక్తం చేశారు. 35 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులందరం కుటుంబ సభ్యులతో సహా పిల్లలతో కలిసి పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకోవడం చాలా సంతోషం ఆనందంగా ఉందన్నారు. పూర్వ విద్యార్థులు అందరూ కలిసి మరణించిన తమ విద్యార్థుల కుటుంబాలకు ఆర్థిక సహాయంతో పాటు అనేక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించారు. సేవ కార్యక్రమాలు నిర్వహించి 1989-90 బ్యాచ్ పూర్వ విద్యార్థులు అందరికీ ఆదర్శంగా నిలిచారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

మెదక్ ప్రజా కలం ప్రతినిధి జూన్ 1 గజవాడ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం , మహిళా సంఘ భవనం, ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కళ్యాణ్ లక్ష్మీ చెక్కులు రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రివర్యులు పంపిణీ చేసిన అనంతరం మంత్రి మాట్లాడారు. రాజకీయాలకతీతంగా గ్రామాభివృద్ధి జరగాలన్నదే ప్రభుత్వ కాంక్షగా వెల్లడించారు. గజవాడ గ్రామ మహిళలు ఈ ప్రాంతంలో చరిత్ర సృష్టించారని గజవాడ గ్రామంలో 148 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైతే 101 ఇండ్లు నిర్మించుకొని ఆదర్శంగా నిలిచారన్నారు. ఈరోజు రాష్ట్ర మొత్తంలో ప్రతి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు జిల్లా పాలన యంత్రాంగం ద్వారా ప్రజా ప్రతినిధులతో ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయని తెలిపారు. మహిళా సంఘాలు పొదుపు చేసిన డబ్బులతో ఆర్థిక స్తోమత లేకపోయినా కష్టార్జితం మొండి పట్టిదలతో సొంతింటి కల నెరవేర్చుకోవడం. హర్షించదగ్గ విషయం అన్నారు. అర్హత ఉంటే ఇల్లు మంజూరు చేయాల్సిందే మంజూరు చేసిన ఇల్లు తప్పనిసరిగా కట్టుకోవాలని సందేహాలకు తావు లేకుండా జిల్లాలో ఏ గ్రామమైన మండలమైన ప్రజలకు అంచెలంచెలుగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఊళ్లో ప్రతి ఇంట్లో ఆడపిల్లలు విద్యావంతురాలు కావాలని మహిళా సంఘాలకు గ్రామసయమైక్య భవనాల నిర్మించుకోవడం జరిగిందని మహిళలు సమీక్షలు సమావేశాలు ఏర్పాటు చేసుకోవచ్చు అన్నారు గ్రామ సమైక్య భవనాలకు ఫర్నిచర్ మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. మహిళల యొక్క అభివృద్ధి ఆర్థిక స్తోమతతో కూడుకున్నదని చిన్నచిన్న కుటీర పరిశ్రమల ద్వారా అభివృద్ధిని సాధిస్తూ మహిళా వ్యాపార వేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. స్వతహాగా, ధైర్యంగా పోటీ ప్రపంచాన్ని తట్టుకుని మహిళలు ఎదగాలన్నదే ఈ ప్రభుత్వ దృఢ సంకల్పంగా వెల్లడించారు. గ జవాడ గ్రామంలో 41 గ్రూపులు కలవని



రెండు కోట్ల 51 లక్షల రుణాలు మంజూరు చేశామన్నారు. బెజవాడ గ్రామంలో 25 లక్షల రూపాయల వడ్డీ సర్కారు చెల్లించిందని చెప్పారు . మహిళా సంఘ సభ్యులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి కొత్త రుణాలతో కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ పోటీ ప్రపంచంలో మన పిల్లలు స్వతహాగా ఎదగాలి ఆ దిశగా వారిని ప్రోత్సహించాలన్నారు. రాజకీయాలకతీతంగా అభివృద్ధి జరగాలన్నదే ప్రభుత్వ కాంక్షగా చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా అనేక పథకాలను వారికి మంజూరు చేస్తుందని చిన్న చిన్న పరిశ్రమలను ఏర్పాటు చేసుకుని వాటి ద్వారా వచ్చే ఆదాయంతో మహిళలు కోటీశ్వరులు కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఈ.ఈ నర్సింలు,డీఎస్పీ ప్రసన్నకుమార్, గ్రామ సర్పంచ్ సరోజన కిషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబరావ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్న సంగమేశ్వర్ గుప్తా శివరాజ్ ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలు పాల్గొన్నారు



## బిల్డర్‌లు నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలకు

# అండా దండా ఎవరు...?

- సామాన్యులకు నోటీసులతో బెదిరింపులు...
- మల్కాజిగిరిలో అడ్డు అదుపు లేని అక్రమ నిర్మాణాలు
- జోనల్ కమిషనర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు ఇచ్చిన పట్టించుకోని అధికారులు
- అక్రమ నిర్మాణాలపై విజిలెన్స్ ఎంక్వయిరీ చేయాలి






**మల్కాజిగిరి,జూన్ 01(ప్రజా కలం ప్రతినిధి)** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు ఉంటాయి ఎంతటి వారి అయినా సహించమని చెబుతున్న కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి సూచనలను మల్కాజిగిరి, మౌలాలి,సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు తుంగలో తొక్కుతున్నారు. ఈ సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను చూస్తుంటే కమిషనర్ సూచనలను లెక్కచేయడం లేనట్లుగా కనిపిస్తుంది. మల్కాజిగిరి మౌలాలి సర్కిల్ ల పరిధిలోని అక్రమ నిర్మాణాలు అడ్డు అదుపు లేకుండా జరుగుతున్న చర్యలు తీసుకోవడంలో టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి.ముఖ్యంగా ప్రేమ్ విజయనగర్ కాలనీలో,గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని యాదవ నగర్ లో,వినాయక నగర్ డివిజన్ పరిధిలోని వినాయక నగర్ ప్రధాన రోడ్డులో బిల్డర్ లు నిర్మించి అమ్ముకోవడం కోసం నిర్మిస్తున్న భవనాలు ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున గండి కొడుతూ పర్మిషన్లు ఒకటి ఉంటే అదనపు అంతస్తులు నిర్మించుకొని కోట్లాది రూపాయలకు అమ్ముకొని వ్యాపారం చేసుకుంటుంటే అక్రమ నిర్మాణాలను అదుపు చేయడంలో టౌన్ ప్లానింగ్ అధికారులు చూస్తాం,చేస్తాం చర్యలు తీసుకుంటాం అని కాలం వెళ్లదీస్తూ కాంట్రాక్టర్లకు సహకరిస్తున్నారని పలువురు స్థానికులు మండిపడుతున్నారు. దీనికి నిలువెత్తు నిదర్శనం సోమవారం ప్రజావాణిలో జరిగిన ఫిర్యాదులో భాగంగా స్థానికులు మాజీ కార్పొరేటర్ శ్రవణ్ మల్కాజ్గిరి,మౌలాలి సర్కిల్ పరిధిలో వందలాది అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే చర్యలు తీసుకోకుండా కేవలం లంచాలు తీసుకొని వదిలేస్తున్నారని సామాన్యులను మాత్రం భయపెడుతూ పర్మిషన్లు ఇచ్చేందుకు వేలాది రూపాయలు లంచం కావాలని తీసుకుంటున్నారని నా దగ్గర ప్రతిదీ సాక్ష్యం ఉందని చెప్పడమే.



**బిల్డర్ లు నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్నది ఎవరు..?**

ఇంత పెద్ద ఎత్తు న బిల్డర్ లు ఒకటి రెండు అంతస్తులకు పర్మిషన్లు తీసుకుని ఏకంగా నాలుగు,ఐదు అంతస్తులు నిర్మిస్తుంటే వాటిపై చర్యలు తీసుకోకుండా అడ్డుకుంటున్నది స్థానిక రాజకీయ నాయకుల,లేదా బ్రోకర్లుగా కొందరు వ్యక్తులను టౌన్ ప్లానింగ్ అధికారులు నియమించుకొని లక్షలలో దండుకుంటున్నారా,టౌన్ ప్లానింగ్ అధికారులు లక్షల్లో ముడుపులు తీసుకున్నందుకే అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్న బిల్డర్ లకు పూర్తిగా సహకరిస్తున్నారా అంటే ఒక్కొక్క నిర్మాణం వద్ద ఒక తీరుగా వ్యవహరిస్తున్నారని తెలుస్తుంది. అధికారులకు జోనల్ కమిషనర్ కు లిఖిత పూర్వకంగా ఈ నిర్మాణాలపై ఫిర్యాదులు అందిన,పలు పత్రికలలో అక్రమ నిర్మాణాలపై వార్తా కథనాలు వచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారులకు చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ సూచించిన మా దగ్గర తగినంత స్టాఫ్ లేదు చర్యలు తీసుకుంటాం అని మాటలను చెబుతూ కాలం వెళ్లబుచ్చుతున్నారు అని టౌన్ ప్లానింగ్ అధికారుల పైన తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి.

**ప్రజా వాణిలో ఎక్కువ ఫిర్యాదులు అందుతున్నది టౌన్ ప్లానింగ్ విభాగంలోనే**

సర్కిల్ కార్యాలయాలలో జోనల్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహి స్తున్న ప్రజా వాణి కార్యక్రమంలో అన్ని విభాగాల కంటే టౌన్ ప్లానింగ్ విభాగంలో 20 ఫీట్ల రోడ్డులో నివాస గృహ నిర్మాణం కోసం అనుమతులు తీసుకొని కమర్షియల్ నిర్మాణాలు చేపట్టి అద్దెకు ఇచ్చేందుకు నిర్మిస్తున్నారని వాటితో కాలనీలో ట్రాఫిక్ సమస్యలు,ప్రమాదాలు జరిగే పరిస్థితులు ఏర్పడతాయని 15 నుంచి 20 ఫిర్యాదులు అందుతున్న అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడంలో ఆలస్యం చేస్తున్నారు.అధికారులు అక్రమ నిర్మాణాలను ఆదిలోనే ఆపకుండా పూర్తయ్యాక తగినంత ముడుపులు ముట్టకపోతే చర్యలు తీసుకుంటారే తప్ప ప్రజాధనానికి గడ్డి కొడుతున్న,అక్రమ భవనాలు పూర్తిగా నిర్మాణం అయ్యాక మళ్లీ ప్రజాదానాన్ని వృధా చేసి చర్యలు ఎలా తీసుకుంటారని కమిషనర్ చెబుతున్న మాటలకు అధికారులు చేస్తున్న తీరుకు ఎక్కడ పొంతనలేదని అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని స్థానిక ప్రజలకు సమస్య లేకుండా చూసుకోవాలి పలువురు కోరుతున్నారు.



**మల్కాజిగిరి, మౌలాలి,కీసర మున్సిపల్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి వివరణ**

అక్రమ నిర్మాణాలను కచ్చితంగా సీజ్ చేస్తాం ఒకరోజు మౌలాలి సర్కిల్, ఒకరోజు మల్కాజిగిరి సర్కిల్ లో సీజింగ్ లు ఉంటాయి. చర్యలు తప్పకుండా తీసుకుంటాం.

-శ్రీనివాస్ రావు టౌన్ ప్లానింగ్ ఏసిపి

### అక్రమ నిర్మాణాలపై విజిలెన్స్ ఎంక్వయిరీ చేయాలి



మల్కాజిగిరి జోనల్ కమిషనర్ పరిధిలో వందలాది అక్రమ నిర్మాణాలు ఉన్నాయి. సామాన్యులకు భయపెట్టి లంచాలు వసూలు చేసుకుంటున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు బడా గుత్తేదారులు నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాల వైపు కూడా చూడకుండా వారికి వంత పాడుతున్నారని సామాన్యుల ఇల్లు నిర్మాణానికి పర్మిషన్ ఇవ్వాలన్నా కూడా వేళలో లచాలు ఇవ్వడం తప్పడం లేదని ఈ విషయాల పైన విజిలెన్స్ ఎంక్వేరిని నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నా,శివాజీ విగ్రహ ఏర్పాటుకు,సామాన్య ప్రజల సమస్యల తీర్చేందుకు సహకరించని అధికారులు దాని పక్కనే అక్రమ నిర్మాణానికి మాత్రం ఎలా సహకరిస్తున్నారో ఉదాహరణగా తెలుస్తుంది.టౌన్ ప్లానింగ్ అధికారులు లంచాలు తీసుకున్న ప్రతి అంశం నా దగ్గర రుజువుతో సహా ఉందని చెప్తున్నాను.ప్రజా సమస్యల పట్ల వారిని ఇబ్బంది పెడితే ఉద్యమం చేయడానికి కూడా ముందుంటా ఉన్నత అధికారులు వీటిపై వెంటనే చర్యలు తీసుకోవాలి.

-మాజీ కార్పొరేటర్ శ్రవణ్

# మల్కాజిగిరి లో మున్సిపల్ పరిపాలన లేనేలేదు

## మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ పై విజిలెన్స్ ఎంక్వయిరీ నిర్వహించాలి



మల్కాజిగిరి,జూన్01(ప్రజా కలం ప్రతినిధి) ప్రజాధనంతో జీతాలు తీసుకొని ప్రజల సమస్యలను పరిష్కరిస్తాలేరు అంటూ ప్రజలు ప్రజావాణిలో ప్రజలు,మాజీ కార్పొరేటర్ శ్రవణ్ సోమవారం ఆందోళనకు దిగారు.ప్రజా సమస్యలు పరిష్కరించలేని అధికారులు డౌన్...డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. డబ్బులు ఇస్తే నిర్మాణాలకు పరిమిషన్లు అక్రమ నిర్మాణాల దగ్గర పెద్ద ఎత్తున వసూలు చేస్తున్నారని వీటిపై విజిలెన్స్ ఎంక్వయిరీ వేయాలని డిమాండ్ చేశారు.అస్తవ్యస్తమైన రోడ్డు అస్తవ్యస్తమైన పాలన అంటూ రోడ్డు లేవు,కనీసం దోమల మందు కొట్టే నాథుడు లేడు,వర్షాకాలం సమీపిస్తున్న నాళాల పుడికతీత పనులు చేపట్టలేదని, స్వీట్ లైట్లు కూడా ఏర్పాటు చేయని దుస్థితిలో మల్కాజిగిరి మున్సిపల్ అధికారులు ఉన్నారన్నారు. సఫిల్గుడా లేక వద్ద అభివృద్ధి పనులు అలానే నిలిపివేశారని కనీసం వాకర్స్ కి టాయిలెట్లు ఏర్పాటులో జాప్యం ఎందుకన్నారు. ప్రజా సమస్యలు ఏర్పడితే ఎవరు బాధ్యత వహిస్తారని ఈ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చేంతవరకు ఇక్కడి నుంచి కదిలేది లేదుఅని రెండు గంటలసేపు జోనల్ కమిషన్ కార్యాలయంలో కూర్చొని నిరసన తెలిపారు. ఈ నిరసనలో వారు మాట్లాడుతూ పేరుకి ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమంలో అధికారులు ఉండటం లేదని మేము వచ్చి కూర్చొని అధికారులు రావాలని రెండు గంటల సేపు ఆందోళన చేస్తే ఒక్కొక్కరుగా వచ్చి సమస్యలు వింటున్నారే తప్ప సమస్యలు పరిష్కరించడం లేదన్నారు.వారం రోజులలోపు సమస్య పరిష్కారానికి చొరవ చూపుతామని జోనల్ కమిషనర్ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమిచ్చారు.మల్కాజిగిరి జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో మల్కాజిగిరి సర్కిల్ 10, మౌలాలి సర్కిల్ పరిధిలో 04,అల్వాల్08,కీసర02 ఫిర్యాదులు అందినట్లు జిహెచ్ఎంసి అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, డిప్యూటీ కమిషనర్ మల్కాజిగిరి జకియా సుల్తానా,డిడి శ్రీధర్ రావు,డిప్యూటీ ఈ ఈ ప్రశాంతి,డిప్యూటీ ఈ ఈ లౌక్య, టౌన్ ప్లానింగ్ ఏసిపి వి బి శ్రీనివాసరావు, ఏ ఎం హెచ్ ఓ మంజుల, అజయ్ ఏఎంసి సర్కిల్ , శ్రావణి ఏఎంసి,నిఖిల్ రెడ్డి జె ఎం సంగీత టిపిఎస్ తదితరులు పాల్గొన్నారు.



# పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం.

## టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి.

## - సంగారెడ్డి మున్సిపాలిటీ 19 వ వార్డులో ఇందిరమ్మ గృహ ప్రవేశం లో పాల్గొన్న.... టీజిఐఐసి చైర్ పర్సన్.

సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 01 (ప్రజా కలం): సంగారెడ్డి పట్టణం లోని 19 వ వార్డులో ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం లో నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ గ్రామం, పట్టణం తేడా లేకుండా ఇల్లు లేని పెద్దలందరూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని, లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారన్న రు. పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని కొనియాడారు . ఈ కార్యక్రమంలోజాయింట్ కలెక్టర్ సంగీత, మున్సిపల్ చైర్మన్ కూన వనితా సంతోష్, వార్డు కౌన్సిలర్ గుర్రం ఝాన్సి రమేష్, నాయకులు కూన సంతోష్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు. పాల్గొన్నారు



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com